# మన తొలివెలుగు

RNI: TGBIL/26/A2289

తెలుగు దినపత్రిక

www.manatolivelugu.in

CEO & Chief Editor : Vanga Nagaraj Reddy (Raju)

హైదరాబాద్ | బుధవారం 5 ఆగస్టు 2026 | సంపుటి : 1 | సంచిక : 64 | పేజీలు : 8 | వెల : 2/-


## రూ.2,000 దాటిన యూపీఐ పేమెంట్లపై చార్జీలు.. కొత్త చట్టంపై కసరత్తు చేస్తున్న కేంద్రం

దేశంలో ప్రస్తుతం యూపీఐ సేవల వినియోగం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు యూపీఐ సేవలన్నీ ఉచితమే. కానీ, ఇకపై ఈ విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. యూపీఐ సేవలపై స్వల్ప ఫీజు వసూలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దీనికోసం చట్టంలో మార్పులు తీసుకురానుంది. యూపీఐ పేమెంట్స్‌కు సంబంధించి అమలులో ఉన్న పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్‌కు పార్లమెంట్‌లో సవరణలు చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ సవరణ చట్టం అమలులోకి వస్తే యూపీఐ లావాదేవీలపై పరిమితమైన ఛార్జీలు విధిస్తారు. ప్రస్తుతానికి మాత్రం ఎలాంటి ఛార్జీలు విధించడం లేదు. కొత్త చట్టం ద్వారా పేమెంట్ ఇండస్ట్రీ వర్గాల ఎప్పటినుంచో కోరుతున్న మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) అమలు చేస్తారు. ఈ ప్రతిపాదిత చట్టం ప్రకారం రూ.2,000 అంతకన్నా ఎక్కువ పేమెంట్స్‌పై 0.3 నుంచి 0.5 శాతం వరకు ఛార్జీ వసూలు చేస్తారు. అయితే, ఈ ఛార్జీని వినియోగదారుడు చెల్లించాల్సిన అవసరం లేదు. ^ooo




## ఆ వాహనాలకు నో పెట్రోల్

- సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఇన్సూరెన్స్ లేకుండా పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై తిరగడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు
- అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రానికి ఆదేశం

## 111 జీవో ప్రాంతంలో సరికొత్త గ్రీన్‌సిటీ

- 40% కట్టడాలు.. 60% గ్రీనరీ, రోడ్లు, ఖాళీ స్థలాలు
- 1,32,600 ఎకరాల్లో రూపుదిద్దుకోనున్న హరిత నగరం
- మొత్తం 84 గ్రామాల్లో ఆంక్షల తొలగింపు
- తొలివిడత ఔటర్ లోపలి 6-8 గ్రామాల్లోనే అనుమతులు
- ముఖ్యంగా వర్షపు నీటిని అడ్డుకోని స్థలాలకే ప్రాధాన్యత
- ప్రాజెక్టుల్లో తక్కువ జన సాంద్రత, జీరో డిశ్చార్జ్ వ్యవస్థ
- ప్రభుత్వానికి నిపుణుల కమిటీ సిఫారసులు



హైదరాబాద్:
1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలాశయాల క్యాచ్‌మెంట్ ఏరియా 10 కిలోమీటర్ల వ్యాసార్థంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు, భారీ నిర్మాణాలు, పరిశ్రమలు ఏర్పాటు కాకుండా నిషేధం విధిస్తూ జీవో 111ను తీసుకొచ్చింది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శంషాబాద్, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్ తదితర మండలాల్లోని 84 గ్రామాలు, సుమారు 1,32,600 ఎకరాలు ఈ జీవో పరిధిలోకి వస్తాయి. భాగ్యనగరంలో పచ్చదనానికి పెద్ద పీట వేస్తూ మరో మినీ నగరం రూపుదిద్దుకోనుంది. పర్యావరణహితమైన గ్రీన్ విజన్ లే--అవుట్లు, లో డెన్సిటీ గృహాలు, మురుగు నీటి శుద్ధి కేంద్రాలు, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ (జెడ్ఎల్‌డీ) వ్యవస్థలతో సరికొత్త గ్రీన్ సిటీ రూపుదిద్దుకోనుంది. నగరవాసుల దాహార్తిని తీరుస్తున్న ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాల పరిరక్షణ కోసం తీసుకొచ్చిన 111 జీవో పరిధిలో ఈ హరిత నగరం నిర్మితం - మిగతా3లో

## ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ ‘టీ-ఫైబర్’ ఇంటర్నెట్

- నిర్దేశిత గడువులోగా (సెప్టెంబర్ 1) రాష్ట్రంలోని అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి
- సెప్టెంబర్ 1వ తేదీ తర్వాత ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా ప్రైవేట్ ఇంటర్నెట్ ఆపరేటర్లను ఉపయోగిస్తే, వారికి ఎలాంటి ప్రభుత్వ బిల్లులు చెల్లించబోం
- ప్రస్తుతం చలామణిలో ఉన్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను రాబోయే నెల రోజుల్లోగా పూర్తిగా టీ-ఫైబర్ పరిధిలోకి బదిలీ చేసేలా తగిన చర్యలు
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్
రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే సెప్టెంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కేవలం ‘టీ-ఫైబర్’ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ‘టీ-ఫైబర్’ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ కీలక - మిగతా3లో



## సరిహద్దులో చైనా శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్..

- భారత్ గట్టి వార్నింగ్
- సరిహద్దులో 250 చైనా తయారీ శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్
- జాతీయ ప్రయోజనాల కోసం ఏం చేయడానికైనా సిద్ధమని స్పష్టం చేసిన భారత్
- గతంలో ‘ఆపరేషన్ సిందూర్’లో గట్టి బుద్ధి చెప్పామని గుర్తుచేసిన విదేశాంగ శాఖ



## సభ సజావుగా సాగేందుకు మోదీ, షా సభకు రావాలన్నదే తమ డిమాండ్

- ఆ సమస్యలపై సమాధానాలు దాటవేస్తూ మోదీ, షా పార్లమెంటును అవమానిస్తున్నారు
- వాస్తవాలు వెలుగులోకి రావాలంటే పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఈ రెండు అంశాలపై చర్చ జరగాలని ఖర్గే డిమాండ్
- “ఇది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించిన విషయం

## క్రీడాభివృద్ధికి కొత్త ప్రణాళికలు

- ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు
- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు విదేశీ పర్యటనలకు వెళ్లనున్న సీఎం
- మంగళవారం రాత్రి దిల్లీకి వెళ్లనున్న ముఖ్యమంత్రి
- యువతలో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించడం, క్రీడారంగాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన



హైదరాబాద్
రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలకు వెళ్లనున్నారు. ఈనెల 17 నుంచి సెప్టెంబరు 10 మధ్య నాలుగు దేశాల్లో పర్యటించేందుకు ఏర్పాట్లు చేశారు. యూకే, అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి బృందం పర్యటించనుంది. పలువురు పారిశ్రామిక వేత్తలతో సమావేశాలు కానున్నారు. ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో విదేశీ యూనివర్సిటీలు, క్రీడలు, శిక్షణ సంస్థల భాగస్వామ్యంపై చర్చించనున్నారు. ఈనెల 16న ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించి 21ఏళ్లకే చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఉండాలంటూ తీర్మానం చేసే అవకాశం ఉంది. ఇవాళ రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ వెళ్లనున్నారు. రేపు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అనుమతులు, నిధులపై - మిగతా3లో



## మిల్లర్లు మింగిన ధాన్యం విలువ రూ. 6,630.74 కోట్లు

- రూ.13,399.71 కోట్ల విలువైన ధాన్యం గల్లంతయితే..
- రూ.6,768.97 కోట్ల మేర రికవరీ
- 2022-23 నాటి బకాయిలే రూ. 3,572 కోట్లు ఇంకా రావాలి
- డిఫాల్ట్ మిల్లర్లపై విజిలెన్స్ దాడులు,క్రిమినల్ కేసులు, బ్లాక్‌లిస్టింగ్ తప్పదు
- పౌరసరఫరాల శాఖ సమీక్షలో మంత్రి ఉత్తమ్ స్పష్టీకరణ

హైదరాబాద్
తెలంగాణ ఏర్పాటైన 2014 నుంచి 2025 వరకు రాష్ట్రంలోని మిల్లర్లు ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ ద్వారా అప్పగించాల్సిన రూ.13,399.71 కోట్ల విలువైన 59.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాయం చేశారు. పౌరసరఫరాల శాఖ నయానో, భయానో హెచ్చరికలతో ఇందులో నుంచి 31.73 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యాన్ని, లేదా దానికి సమానమైన మొత్తం విలువ రూ.6,768.97 కోట్లు రికవరీ చేసింది. అయినా ఇంకా మిల్లర్ల నుంచి రూ.6,630.74 కోట్ల విలువైన 28.22 లక్షల - మిగతా3లో

## ఆపరేషన్ త్రిశూల్

- 36 దేశాల నుంచి 274 మంది నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చిన కేంద్రం
- రూ. 17874 కోట్ల ఆస్తులు జప్తు!
- 2019 నుంచి 2026 వరకు డేటా విడుదల చేసిన హోం శాఖ
- రూ. 17,874 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్
- హత్యలు, అత్యాచారాలు పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడిన వారు కూడా ఉన్నారు




## ఆలస్యం చేస్తే చాలా కష్టం..

- జనన మరణాల నమోదుకు కొత్త రూల్స్
- పార్లమెంట్‌లో బిల్లుకు ఆమోదం!
- ఆలస్యంగా చేసే రిజిస్ట్రేషన్లకు కఠినమైన నిబంధనలు
- రెండేళ్లు దాటితే జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు అవసరం
- దేశంలో 99 శాతానికి పైగా పెరిగిన జనన, మరణాల నమోదు
- గుర్తింపు మోసాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపిన కేంద్రం



# సభ సజావుగా సాగేందుకు మోదీ, షా సభకు రావాలన్నదే తమ డిమాండ్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. రామమందిర విరాళాల చోరీ, విద్యార్థులపై లాఠీఛార్జ్ అంశాలపై సమాధానాలు ఇవ్వడానికి భయపడి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఇలా చేస్తూ పార్లమెంటును అవమానిస్తున్నారని విమర్శించారు. వాస్తవాలు వెలుగులోకి రావాలంటే పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఈ రెండు అంశాలపై చర్చ జరగాలని ఖర్గే డిమాండ్ చేశారు. అయితే, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ఖర్గే కూడా ఈ విషయాన్ని సభలో లేవనెత్తినప్పటికీ, ఆయనకు మాట్లాడే అవకాశం లభించలేదు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు సంబంధించిన విలువైన కానుకలు, నగదు విరాళాలు, భూమి కొనుగోళ్లు, నిర్వహణలో నిధుల దుర్వినియోగంపై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. "ఇది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించిన విషయం. ఈ ట్రస్ట్ ఏర్పాటు కేంద్ర ప్రభుత్వంతోనే జరిగింది, దీనికి సంబంధించిన ప్రకటనను స్వయంగా ప్రధాని మోదీ సభలో చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ట్రస్ట్‌కు 70 ఎకరాలకు పైగా భూమిని అప్పగించింది. భూమి పూజ నుంచి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం వరకు ప్రతి ముఖ్యమైన సందర్భంలోనూ మోదీ స్వయంగా హాజరయ్యారు. ఇటువంటి పరిస్థితుల్లో, కానుకల చోరీతో సహా వచ్చిన తీవ్రమైన ఆరోపణల విషయంలో ప్రధాని బాధ్యత నుంచి తప్పించుకోలేరు. ఇప్పుడు ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ ఇతర దర్యాప్తు సంస్థలు ఎక్కడ ఉన్నాయో ఆయన సభకు



చెప్పాలి. శ్రీరాముని పేరుతో దోచుకునే వారు దేశం మొత్తానికి క్షమాపణ చెప్పాలి. దేశాన్ని తప్పుదోవ పట్టించడం మానుకోవాలి." అని ఆయన అన్నారు.

అనంతరం పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడిన ఖర్గే, సభ సజావుగా సాగేందుకు మోదీ, షా సభకు రావాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు. "మేము ఈ అంశాలపై చర్చించాలని అనుకుంటున్నాము. ఉభయ సభల్లోనూ చర్చకు అనుమతించాలని మేము చైర్మన్, స్పీకర్‌ను కోరుతున్నాము. రామమందిర విరాళాల సొమ్ము అపహరణ, విద్యార్థులపై లాఠీఛార్జ్? గురించి చర్చిస్తే వాస్తవాలు వాటంతటవే బయటపడతాయి. కానీ ఏదో కారణం వల్ల ప్రభుత్వం భయాందోళనలకు గురైనట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా హోంమంత్రి అమిత్ షా కూడా సభకు రావడం లేదు. వారికి భయమైనా ఉండాలి. లేదా సభకు రాకపోవడం ద్వారా పార్లమెంటును అవమానించాలని వారు భావిస్తుండాలి." అని ఖర్గే ఆరోపించారు. ఈ అంశాలపై లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ ప్రతిపక్ష సభ్యులు నిరసనలు తెలుపుతూ పార్లమెంటు కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారు. వీటిపై సమాధానం డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు భవన ఆవరణలో నిరసనలు చేపట్టాయి. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశాయి.

### వారిని క్షమిస్తున్నానని పేర్కొనటం సరికాదు

రాహుల్ గాంధీ మరోవైపు, దేశంలోని విద్యార్థులు తీవ్రమైన బాధలో ఉన్నారని, వారికి ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలి తప్ప, వారిని క్షమిస్తున్నానని పేర్కొనటం సరికాదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. తనను గానీ దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులను గానీ క్షమించడానికి ప్రధాని ఎవరని ప్రశ్నించారు. ఆ హక్కు ఆయనకు ఎవరిచ్చారని నిలదీశారు. ఢిల్లీలో జరిగిన మాజీ ఎంపీ వైకో పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్, కేంద్రంపై విరుచుకుపడ్డారు. విద్యావ్యవస్థలో పారదర్శకత కరవై తీవ్ర ఆవేదనతోనే విద్యార్థులు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. పరీక్షలు పారదర్శకంగా జరగాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రధాని, ఆందోళన చేస్తున్న విద్యార్థులను క్షమిస్తున్నానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశ చరిత్రను ఆర్ఎస్ఎస్ తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తోందని, అందుకే ఈ పోరాటం జరుగుతోందని రాహుల్ తెలిపారు.

# ఆపరేషన్ త్రిశూల్

దేశం విడిచి పారిపోయిన నేరస్థులపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నట్లు కేంద్ర హోం శాఖ వెల్లడించింది. 2019 నుంచి 2026 వరకు మొత్తం 36 దేశాల నుంచి 274 మంది పరారీలో ఉన్న నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వీరిలో ఉగ్రవాదులు, గ్యాంగ్‌స్టర్లు, ఆర్థిక నేరస్థులు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులు, హత్యలు, అత్యాచారాలు పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడిన వారు కూడా ఉన్నారని తెలిపింది. ఇదే సమయంలో మనీలాండరింగ్ నిరోధక చట్టం (ామీూా) కింద పరారీలో ఉన్న నేరస్థులకు చెందిన సుమారు రూ. 17874 కోట్ల విలువైన ఆస్తుల్ని ప్రభుత్వ ఏజెన్సీలు అటాచ్ (జప్తు) చేసినట్లు హోం శాఖ స్పష్టం చేసింది. పరారైన ఆర్థిక నేరగాళ్లకు (ఫ్యూగిటివ్ ఎకనామిక్ అఫెండర్స్) సంబంధించిన కేసుల్లో రూ. 18762 కోట్లను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు వివరించింది. హోం శాఖ గణాంకాల ప్రకారం అత్యధికంగా 2025లో పరారీలో ఉన్న 70 మంది నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చారు. 2026లో చూస్తే జులై వరకే ఏకంగా 45 మంది అప్పగింత పూర్తయింది. అంతకుముందు 2024 సంవత్సరంలో 43 మంది, 2023లో 37 మంది, 2022లో 40, 2021లో 23, 2020లో ఏడుగురు, 2019లో 9 మందిని భారత్‌కు తీసుకువచ్చినట్లు పేర్కొంది.

### ఏయే నేరాల్లో ఆరోపణలు?

భారత్‌కు రప్పించిన 274 మంది పరారైన నేరస్థులు వివిధ రకాల దారుణమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులుగా ఉన్నారు. వీరిలో 62 మంది హత్యలు, దోపిడీలు, హింసాత్మక నేరాల్లో నిందితులుగా ఉండగా, 53 మంది అత్యాచారాలు, పోక్సో కేసుల్లో; 42 మంది గ్యాంగ్‌స్టర్ కార్యకలాపాల్లో; 18 మంది మానవ అక్రమ రవాణా, కిడ్నాప్ కేసుల్లో నిందితులుగా ఉన్నారు. మరో 17 మంది ఉగ్రవాదం, దేశద్రోహం, నార్కో టెర్రర్ కేసుల్లో; 16 మంది డ్రగ్స్, చీణూా కేసుల్లో నేరస్థులుగా ఉన్నారు. స్మగ్లింగ్, నకిలీ కరెన్సీ, సైబర్ నేరాల్లో 12 మంది, ఆర్థిక మోసాల కేసుల్లో 9 మంది నిందితులుగా ఉన్నారు.

### ఆపరేషన్ త్రిశూల్- రెడ్ కార్నర్ నోటీసులు




పరారీలోని నేరస్థుల్ని గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ త్రిశూల్ చేపట్టింది. ఇక్కడ శాటిలైట్ లొకేషన్ వివరాలు, డిజిటల్ ఫుట్‌ప్రింట్లు, నిఘా వ్యవస్థల ఆధునిక సాంకేతికత సహాయంతో విదేశాల్లో పేర్లు, గుర్తింపులు మార్చుకొని దాక్కున్న నిందితుల్ని గుర్తించగలిగామని తెలిపింది. సీబీఐ, ఇంటెలిజెన్స్ బ్యూరో (×దీ), రా (=డూఔ), చీ×ూా, ఈడీ, విదేశాంగ శాఖ (వీజూా), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (చీ×దీ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (ణ++×), రాష్ట్ర పోలీసు శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేసింది. దీనిని హోల్ ఆఫ్ గవర్న్‌మెంట్ విధానంగా అభివర్ణించింది.

ఇంకా ఇంటర్‌పోల్ సహకారంతో గత మూడేళ్ల కాలంలో 501 కంటే ఎక్కువగా రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయగా, 2026లోనే ఇప్పటివరకు 182 నోటీసులు జారీ అయ్యాయి. మరోవైపు దేశంలోని 1400 కంటే ఎక్కువ పోలీస్ ఏజెన్సీలను ఇంటర్‌పోల్‌తో అనుసంధానించేందుకు భారత్‌పోల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించారు. దీని ద్వారా అంతర్జాతీయంగా సమాచార మార్పిడి సమయం గణనీయంగా తగ్గింది.

### తహవ్వూర్ రాణా అప్పగింత అతిపెద్ద విజయం!

అమెరికా నుంచి 26/11 ముంబయి దాడి నిందితుడు తహవ్వూర్ హుస్సేన్ రాణాను భారత్‌కు తీసుకురావడం దేశం సాధించిన అతిపెద్ద విజయాల్లో ఒకటని హోం శాఖ పేర్కొంది. క్లిష్టమైన ఉగ్రవాద కేసుల్లో భారత్ అనుసరించిన న్యాయపరమైన, దౌత్యపరమైన ప్రయత్నాలకు ఇది ఉదాహరణగా నిలిచిందని తెలిపింది. జమ్ముకశ్మీర్‌లో విదేశాల నుంచి నడిచే నార్కో- టెర్రరిజం నెట్‌వర్క్‌లను ఛేదించడంలోనూ ఈ చర్యలు కీలకంగా మారాయని తెలిపింది. పరారీలో ఉన్న నేరస్థులు కేవలం పాత కేసులకే పరిమితం కాదని, వారు దేశ భద్రత, ఆర్థిక స్థిరత్వం, శాంతి భద్రతలకు నిరంతర ముప్పుగా ఉంటారని హోం శాఖ స్పష్టం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పరారీలో ఉన్న నేరస్థుల అప్పగింతను జాతీయ ప్రాధాన్యత అంశంగా తీసుకున్నట్లు తెలిపిన హోం శాఖ, ఇందులో భాగంగానే 2018లో ఫ్యూగిటివ్ ఎకనామిక్ అఫెండర్స్ చట్టాన్ని తీసుకొచ్చినట్లు గుర్తుచేసింది.

# ఈ వారం చివర్లో కర్ణాటక, కేరళలో దంచికొట్టనున్న వానలు

ఈ వారం చివర్లో కేరళ, మహేతో పాటు తీరప్రాంత కర్ణాటక, లక్షద్వీప్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. అలాగే కేరళ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. తీరప్రాంత కర్ణాటకలో ఆగస్టు 9 వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఆయా రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడటం, వరదలు, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడవచ్చని హెచ్చరించింది. అందుకే కొండ ప్రాంతాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల నివాసితులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ రుతుపవన కాలంలో దేశవ్యాప్తంగా 12 శాతం లోటు వర్షపాతం నమోదైందని స్పష్టం చేసింది. రానున్న వారాల్లో మధ్య, పశ్చిమ భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాల తీవ్రత తగ్గుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఉత్తర, తూర్పు, ఈశాన్య భారతదేశంలో మరోసారి ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మారుతున్న రుతుపవన సరళి కారణంగా ఇప్పటికే అసోం వరదలతో అతలాకుతలం అయ్యిందని, కేరళలో కొండచరియలు విరిగిపడ్డాయని స్పష్టం చేసింది. పలు రాష్ట్రాల్లో వర్ష సంబంధిత విపత్తులు ఏర్పడ్డాయని వెల్లడించింది.

### నార్త్ ఇండియా

ఐఎండీ ప్రకారం, జూన్ 1- ఆగస్టు 3 మధ్య దేశంలో సాధారణంగా కురవాల్సిన 472.6 మి.మీల వర్షపాతానికి బదులుగా 416.3 మి.మీల వర్షపాతం మాత్రమే నమోదైంది. దీంతో భారత్‌లో 12 శాతం లోటు వర్షపాతం నమోదైంది. గత మూడేళ్లలో అత్యంత వేడైన ఆగస్టు రాత్రిని నమోదు చేసిన నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీకి ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం ఢిల్లీలో మరోసారి వర్షం కురిసే అవకాశం ఉంది. మారుతున్న రుతుపవన సరళి కారణంగా రానున్న రోజుల్లో ఉత్తర భారతదేశంలో వర్షపాతం ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, లద్ధాఖ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఉరుములు, ఈదురు గాలులతో కూడిన విస్తారమైన వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. రానున్న మూడు రోజుల పాటు జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఆగస్టు 9 వరకు భారీ వర్షాలు కొనసాగవచ్చని ఐఎండీ పేర్కొంది. పంజాబ్, హరియాణా, చండీగఢ్, ఢిల్లీ, యూపీలలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

### తూర్పు భారతదేశం (ఈస్ట్ ఇండియా)

రానున్న ఆరు రోజుల్లో బంగాల్, సిక్కిం, ఒడిశా, ఝార్ఖండ్, బిహార్‌లో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఆయా రాష్ట్రాలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఝార్ఖండ్, బిహార్, ఒడిశాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, బంగాల్, సిక్కింలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ భారీ వర్షాల వల్ల వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

### ఈశాన్య భారతదేశం

అసోం, మేఘాలయల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మణిపుర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో కూడా రానున్న కొద్ది రోజుల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. కాగా, ఇటీవలే పడిన భారీ వర్షాల కారణంగా అసోంలో 87 మంది చనిపోయారు. ఏడు జిల్లాల్లో 1.28 లక్షల మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారు. మరోవైపు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని, ఆయా రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఇదే సమయంలో కొంకణ్, గోవా ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుజరాత్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని ఐఎండీ అంచనా వేసింది. కేరళ కూడా చురుకైన నైరుతి రుతుపవనాల ప్రభావంలోనే కొనసాగుతోంది. రానున్న రోజుల్లో కేరళ, మహేతో పాటు తీరప్రాంత కర్ణాటక, లక్షద్వీప్‌లలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మంగళవారం, ఈ వారం చివర్లో కేరళలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, తీరప్రాంత కర్ణాటకలో ఆగస్టు 9 వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉంది.

## ఆలస్యం చేస్తే చాలా కష్టం..

దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు. బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

## సరిహద్దులో చైనా శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్

భారత సరిహద్దు వెంబడి చైనా తయారీకి చెందిన దాదాపు 250 ఎస్‌హెచ్-15 శతఘ్నులను పాకిస్థాన్ మోహరించినట్లు వెలువడిన వార్తలపై భారత్ తీవ్రంగా స్పందించింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి 'అవసరమైన ప్రతి చర్య' తీసుకుంటామని మంగళవారం స్పష్టం చేసింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, దేశ రక్షణకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తేల్చిచెప్పారు. చైనాకు చెందిన 'నొరింకో' సంస్థ నుంచి 236 ఎస్‌హెచ్-15 శతఘ్నుల కొనుగోలుకు పాకిస్థాన్ 2019లో ఒప్పందం కుదుర్చుకుంది. 2022 నుంచి వీటి సరఫరా ప్రారంభం కాగా, భారత్ సరిహద్దులకు ఎదురుగా ఉన్న గుజ్రాన్‌వాలా, సియాల్‌కోట్, జలాల్‌పూర్ జట్టాన్ సెక్టార్లలో వీటిని మోహరించారు. ముఖ్యంగా షకర్‌గఢ్ బల్జ్ సమీపంలో వీటిని అధికంగా కేంద్రీకరించారు. రాకెట్ సాంకేతికత సాయంతో ఇవి 50 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్'ను ఈ సందర్భంగా ప్రస్తావించిన జైస్వాల్, ఆనాడు పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పామని గుర్తుచేశారు. మరోవైపు, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో (పీవోకే) ఇటీవల నిర్వహించిన స్థానిక ఎన్నికలను ఆయన 'పూర్తి బూటకం'గా అభివర్ణించారు. ప్రజల అసమ్మతిని అణచివేసేందుకు పాకిస్థాన్ బలప్రయోగం చేస్తోందని, జూన్ నుంచి ఇప్పటివరకు సుమారు 90 మంది పౌరులు మరణించారని ఆరోపించారు. తమ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలను తక్షణమే నిర్మూలించాలని ఆయన పాకిస్థాన్‌ను డిమాండ్ చేశారు.

## 'ఆ వాహనాలకు నో పెట్రోల్'




థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకుండా పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై తిరగడాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. విచారణలో భాగంగా మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. ఆ విధానాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకపోతే పెట్రోల్ బంకుల్లో ఇంధనాన్ని నిరాకరించేలా ఓ పైలట్ ప్రాజెక్టు రూపొందించాలని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ధర్మాసనం దిశానిర్దేశం చేసింది. దేశంలోని రహదారులపై తిరుగుతున్న వాటిలో సగానికిపైగా వాహనాలకు బీమా లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని అభిప్రాయపడింది. అయితే పైలట్ ప్రాజెక్ట్ ద్వారా బీమా లేని వాటికి బంకుల్లో ఇంధనం నిరాకరించడం వల్ల రెండు ప్రయోజనాలు ఉంటాయని సుప్రీం కోర్టు పేర్కొంది. బీమా లేని వాహనాలను గుర్తించడం, మరోవైపు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉందా?లేదా అనే విషయం యజమానులకు తెలియజేయడంలో దోహదపడుతుందని పేర్కొంది. జాతీయ రహదారులపై భారీ సంఖ్యలో చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు, టోల్ ప్లాజాల వద్ద ఏర్పడుతున్న పొడవైన క్యూల ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, ఇటువంటి కారిడార్లలో పైలట్ ప్రాజెక్టులను అమలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది.

## 'అభిజిత్ దీప్కేకు జడ్ ప్లస్ భద్రత కల్పించాలి'

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు జడ్ -ప్లస్' భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 'కాస్ట్రైబ్ మహాసంఘ్' ఫెడరేషన్ డిమాండ్ చేసింది. భద్రత కల్పించకపోతే నరేంద్ర దభోల్కర్, గోవింద్ పన్సారేల మాదిరిగానే ఆయన కూడా హత్యకు గురయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. దీప్కే ప్రాణాలకు ముప్పు ఉందని వారు తెలిపారు. "అభిజిత్ దీప్కే విద్యా రంగంలోని కుంభకోణాలు, అవినీతికి వ్యతిరేకంగా గళం ఎత్తడమే కాకుండా, ఆ రంగంలోని వ్యవస్థను మార్చడానికి కూడా కృషి చేస్తున్నారు. గతంలో వివిధ రంగాల్లో వ్యవస్థాగత మార్పులు తీసుకురావడానికి ప్రయత్నించిన వారు హత్యకు గురయ్యారు. డాక్టర్ నరేంద్ర దభోల్కర్, గోవింద్ పన్సారేల మాదిరిగానే అభిజిత్ దీప్కే కూడా హత్యకు గురయ్యే అవకాశం ఉంది." అని కాస్ట్రైబ్ ఉద్యోగుల ఫెడరేషన్ పేర్కొంది. "దీప్కేకు జడ్ -ప్లస్' భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్రపతికి, మహారాష్ట్ర హోం శాఖకు కాస్ట్రైబ్ ఉద్యోగుల ఫెడరేషన్ లేఖ రాసింది. అభిజిత్ దీప్కే లక్షలాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతినిధిగా మారారు. కాబట్టి ఆయన భద్రత అత్యంత కీలకం. ముఖ్యంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన తర్వాత ఆయనకు బెదిరింపులు వస్తున్నందున ఇది మరింత అవసరం. దీప్కే భద్రత విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయనకు ్గ'-ప్లస్' భద్రత కల్పించాలి." రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్?సంఘచాలక్ డాక్టర్ మోహన్ భగవత్ యువతతో జరపనున్న సమావేశంపై స్పందిచిన అభిజిత్ దీప్కే ఆ సంస్థను విమర్శించారు. "యువతతో మమేకం కావాల్సిన అవసరాన్ని వారు ఆలస్యంగానైనా గుర్తించడం మంచి పరిణామం. అయితే, వారు నిజంగా యువతతో కలవాలని అనుకుంటే యువకులకు నాయకత్వ బాధ్యతలు అప్పగించాలి. యువ విద్యావంతులైన నాయకత్వం ముందుకు రాకపోతే ఇటువంటి చర్చలకు పెద్దగా ప్రాముఖ్యం ఉండదు. చర్చ జరగడం సానుకూలమే అయినప్పటికీ, కొత్త, సమర్థమంతమైన నాయకులను ముందుకు తీసుకురావడానికి ప్రత్యామ్నాయం లేదు. మహాత్మా గాంధీ హత్యకు సంబంధించిన భావజాలంపై ఆరోపణలు ఎదుర్కొన్నవారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అభిప్రాయాలను వ్యతిరేకించినవారు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు." అని దీప్కే పేర్కొన్నారు. ఆగస్టు 5, 6 తేదీల్లో ఛత్రపతి శంభాజీనగర్‌లో 'కాక్రోచ్ జనతా పార్టీ' కోర్ కమిటీ సమావేశం జరుగుతుందని అభిజిత్ దీప్కే ప్రకటించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల ఫలితాలు, ఉద్యమాన్ని సమీక్షించడం, అలాగే భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేయడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. దీంతో పాటు సంస్థ భవిష్యత్తు దిశానిర్దేశం, దాని బలోపేతానికి అవసరమైన వ్యూహాలపై కూడా చర్చలు జరుగుతాయి.

# 111 జీవో ప్రాంతంలో సరికొత్త గ్రీన్‌సిటీ

-మొదటిపేజీ తరువాయి

కానుంది. 5 మండలాల్లోని 84 గ్రామాల పరిధిలో ఆంక్షల ఎత్తివేతపై ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ ఈ మేరకు కీలక అధ్యయనం చేసి ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేసింది. ఇప్పటివరకు 111 జీవో పరిధిలోని మొత్తం విస్తీర్ణంలో 10 శాతం నిర్మాణాలకు మాత్రమే అనుమతి ఇచ్చేవారు. ఇకపై దీనికి అదనంగా 30 శాతం మేర నిర్మాణాలు చేపట్టేలా నిపుణుల కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో మొత్తంగా 40 శాతం కట్టడాలు, 60 శాతం మేర గ్రీనరీ, రోడ్లు, ఖాళీ స్థలాలతో ప్రాజెక్టులు చేపట్టేందుకు అవకాశం ఏర్పడింది.

**ప్రత్యేక జోనింగ్, మాస్టర్ ప్లాన్**

గతంతో పోలిస్తే ప్రస్తుతం హైదరాబాద్ నగరానికి కృష్ణా, గోదావరి నదుల నుంచి పుష్కలంగా తాగునీరు అందుతోంది. ఈ నేపథ్యంలో తాగునీటి అవసరాలకు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లపై ఆధారపడటం గణనీయంగా తగ్గిందని కమిటీ గుర్తించింది. అలాగే పర్యావరణ అధ్యయనాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించిన ఈ కమిటీ కొన్ని కీలక సిఫారసులు చేసింది. 84 గ్రామాల పరిధిలో ఒకేసారి ఆంక్షలు సడలించకుండా తొలుత ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) సరిహద్దు లోపల ఉన్న 6--8 గ్రామాలలో పరిమితంగా అనుమతులు ఇవ్వాలని కమిటీ ప్రతిపాదించింది. 84 గ్రామాల పరిధిలో ఆంక్షలు తొలగించినప్పటికీ.. జీవోను ఎత్తివేసిన మరుక్షణమే అస్తవ్యస్తంగా నిర్మాణాలు జరగకుండా ప్రత్యేక జోనింగ్ విధానం, సరికొత్త మాస్టర్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించింది.

**కొండపోచమ్మ సాగర్ నుంచి నీళ్లు**

జంట జలాశయాలు చుట్టూ భారీ రింగ్ మెయిన్ పైప్‌లైన్లను నిర్మించి, గ్రామాల నుంచి వచ్చే మురుగు నీరు ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువుల్లోకి చేరకుండా దారి మళ్లించడంతో పాటు ఆయకట్టు ఛానళ్లను కాపాడాలని కమిటీ స్పష్టం చేసింది. అలాగే కృష్ణా, గోదావరి జలాలు తాగునీటి అవసరాలకు ఉన్నప్పటికీ ఈ జంట జలాశయాలు ఎండిపోకుండా ఉండటానికి కొండపోచమ్మ సాగర్ నుంచి నీటిని మళ్లించడం ద్వారా రిజర్వాయర్లు నిరంతరం జలకళతో ఉండేలా చూడాలని నిపుణులకు కమిటీ ప్రతిపాదించింది.



అలాగే రెడ్, ఆరెంజ్ కేటగిరీకి చెందిన కాలుష్య కారక పరిశ్రమలు, రసాయన ఫ్యాక్టరీలపై నిషేధం కొనసాగించాలని స్పష్టం చేసింది.

**వర్షపు నీటి కాల్వల జియో ట్యాగింగ్**

పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధన సంస్థ (ఈపీటీఆర్ఐ) అధ్యయనం ఆధారంగా ప్రతి గ్రామంలో వర్షపు నీరు జలశయాల్లోకి వెళ్లే క్యాచ్‌మెంట్ ప్రాంతాలు, నీరు వెళ్లని నాన్ క్యాచ్‌మెంట్ ప్రాంతాలను స్పష్టంగా డీ మార్కింగ్ చేసి, నాన్ క్యాచ్‌మెంట్ పరిధిలోని స్థలాలకు అత్యంత ప్రాధాన్యతగా అనుమతులు ఇస్తారు. నిర్మాణాలు చేసేటప్పుడు జంట జలాశయాలకు నీటిని తరలించే సహజసిద్ధ వర్షపు నీటి కాల్వలు కనుమరుగవకుండా ఉపగ్రహ చిత్రాల ఆధారంగా వాటిని జియో ట్యాగింగ్ చేస్తారు. భారీ కాంక్రీట్ కాంప్లెక్స్‌లు, హైరైజ్ అపార్ట్‌మెంట్లకు బదులుగా కేవలం హరిత భవనాలు, విల్లా కమ్యూనిటీలు, రిసార్ట్‌లు, లో డెన్సిటీ (తక్కువ జనసాంద్రత ఉండేందుకు అవకాశం ఉన్న) నిర్మాణాలకు మాత్రమే అనుమతులు ఇస్తారు.

**మురుగునీరు బయటకు వదలకూడదు**

నివాస ప్రాంతంలో నిర్మించే లే అవుట్లలో కనిష్టంగా 60 శాతం విస్తీర్ణాన్ని ఖాళీ ప్రదేశాలు, రోడ్లు, పచ్చదనం కోసం కేటాయించాలనే నిబంధన విధించనున్నారు. అనుమతి పొందే ప్రతి విల్లా ప్రాజెక్ట్, రిసార్ట్, కమర్షియల్ కాంప్లెక్స్‌లు తమ ప్రాజెక్టులోనే జీరో లిక్విడ్ డిశ్చార్జ్ (జెడ్‌ఎల్‌డీ) వ్యవస్థను కలిగి ఉండాలి. అంటే ఆయా సముదాయాల్లో వాడిన నీటిని శుద్ధి చేసి తిరిగి తమ సొంత గార్డెనింగ్, మరుగుదొడ్లు వంటి అవసరాలకు వాడుకోవాలే తప్ప బయట ప్రవాహాల్లోకి వదలకూడదు.

**ఇదీ 111 జీవో ..**

1996లో ఉమ్మడి అంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలశయాల క్యాచ్‌మెంట్ ఏరియా 10 కిలోమీటర్ల వ్యాసార్థంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు, భారీ నిర్మాణాలు, పరిశ్రమలు ఏర్పాటు కాకుండా నిషేధం విధిస్తూ జీవో 111ను తీసుకొచ్చింది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శంషాబాద్, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్ తదితర మండలాల్లోని 84 గ్రామాలు, సుమారు 1,32,600 ఎకరాలు ఈ జీవో పరిధిలోకి వస్తాయి.

## హైదరాబాద్‌లో హెచ్-ఫాస్ట్ అధికారుల తనిఖీలు

# 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం

హైదరాబాద్‌లో పలుచోట్ల హెచ్-ఫాస్ట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి, 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. మసాలాల్లో సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్ వాడినట్లు గుర్తించారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదమని హెచ్చరించారు.

**సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్**

హైదరాబాద్‌లో కల్తీ మసాలా తయారీ కేంద్రాలపై హెచ్-ఫాస్ట్ మెరుపుదాడులు నిర్వహించింది. దీనిలో భాగంగా 13 మసాలా వ్యాపార, ప్రాసెసింగ్ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించామని హైదరాబాద్? సీపీ వీసీ సజ్జనార్? పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు. 25 టన్నులకు పైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని స్పష్టం చేశారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని వెల్లడించారు.

**మసాలాలలో సింథటిక్ కలర్స్**

మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు చేశామని సీపీ సజ్జనార్? తెలిపారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ జరిగినట్లు గుర్తించామని స్పష్టం చేశారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్, టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వంటి హానికర పదార్థాలు వినియోగిస్తున్నట్లు వెలుగులోకి వచ్చిందని వెల్లడించారు. కొన్ని ఆహార పదార్థాల్లో హెయిర్ కలర్ కూడా కలుపుతున్నట్లు గుర్తించినట్లు చెప్పారు.

**ప్రమాదకర రసాయనాలు ఉపయోగించి**

మసాలాలకు మెరుపు, రంగు, బరువు పెంచేందుకు ప్రమాదకర రసాయనాలు ఉపయోగించి నాణ్యమైన ఉత్పత్తుల్లా విక్రయిస్తున్నారని చెప్పారు. మార్కెట్‌లో విక్రయానికి సిద్ధంగా ఉన్న 89 టన్నులకు పైగా ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించామన్నారు. ఆహార భద్రత చట్టం కింద నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని



వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాల సమస్యలు, క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు.

"13 మసాలా వ్యాపార, ప్రాసెసింగ్ కేంద్రాల్లో తనిఖీలు చేశాం. 25 టన్నులకు పైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నాం. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్టు చేశాం. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పీఎస్‌లో మూడు కేసులు నమోదు చేశాం. జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ గుర్తించాం. ఆహార భద్రత చట్టం కింద నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం"

**అనుమానం వస్తే ఫిర్యాదు చేయండి**

హెచ్ ఫాస్ట్ ఏర్పడిన 140 రోజుల్లో 659 దాడులు నిర్వహించారు. ఇప్పటి వరకు 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహార పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. నకిలీ, కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనుమానాస్పద ఆహార పదార్థాలపై వెంటనే పోలీసులకు లేదా హెచ్?-ఫాస్ట్?కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కల్తీ ఆహారంపై హెచ్-ఫాస్ట్ హెల్ప్‌లైన్ నంబర్ 87126 61212కు కాల్? చేయాలని సూచించారు.

"తక్కువ క్వాలిటీ మసాలా దినుసులను ప్రీమియం ధరల్లో అమ్మేందుకు వాటికి సింథటిక్? కలర్స్?, టాల్కమ్? పౌడర్? వినియోగిస్తున్నారు. ఈ తరహాలో కల్తీ చేసిన 25 టన్నుల మసాలా దినుసులను సీజ్? చేశాం. వీటిని తీసుకోవడం ద్వారా శరీర అవయవాలు ఫెయిలయ్యే ప్రమాదముంది. భవిష్యత్తులో క్యాన్సర్?బారిన పడే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే పీడీ యాక్ట్? నమోదు చేస్తాం" - గైక్వాడ్ వైభవ్, టాస్క్‌ఫోర్స్ డీసీపీ

# ఫోన్ ట్యాపింగ్ కేసు - అదనపు ఛార్జిషీట్‌కు సిద్ధమవుతున్న సిట్

తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఛార్జిషీట్‌కు సిట్ సిద్ధమవుతోంది. ఈ నెల 15లోపు ఛార్జిషీట్ దాఖలు చేసేందుకు సిట్ కసరత్తు చేస్తోంది. నేతల పేర్లు చేర్చాలా వద్దా అనే అంశంపై న్యాయసలహాలు తీసుకుంటున్నారు. ముగ్గురు నేతల పేర్లు చేర్చే అంశాన్ని సిట్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటివరకు 600 మంది వాంగ్మూలాలను సిట్ నమోదు చేసింది. 600 మంది స్టేట్‌మెంట్ల ఆధారంగా అదనపు ఛార్జిషీట్ సిద్ధం చేస్తున్నారు.

**ఆ 15 రోజుల్లో 4013 మందిపై నిఘా**

ముగ్గురినీ నిందితులుగా చేర్చే విషయంలో ప్రత్యేక దర్యాప్తు బృందం పెద్దఎత్తున కసరత్తు చేసినట్లుగా సమాచారం. కీలక సాక్ష్యాధారాల సేకరణ క్రమంలో వందలమంది వాంగ్మూలాలను అధికారులు సేకరించారు. 2023 నవంబరు 15 నుంచి 30వ తేదీ వరకు స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ కేంద్రంగా జరిగినట్లుగా చెబుతున్న ఫోన్ అక్రమ ట్యాపింగ్ వ్యవహారంపైనే కీలక దృష్టి సారించారు. ఆ 15 రోజుల్లో 4013 మందిపై నిఘా ఉంచినట్లుగా ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తులో తేలింది. వారిలో 618 మందికి సంబంధించిన ఫోన్ సంభాషణల్ని అక్రమంగా విన్నట్లుగా గుర్తించారు. ఆ వివరాలను ముందుంచుకుని కేసు ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్? బ్రాంచ్ మాజీ సీవోవో టి.ప్రభాకర్‌రావును విచారించింది. అయితే ఆయన పోలీస్ ఉన్నతాధికారులపైనే నెపం నెట్టేసినట్లు సమాచారం. వారి ఆదేశాల మేరకే తాను పనిచేశానని చెప్పినట్లు తెలిసింది.

ఈ క్రమంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తును కొలిక్కి తెచ్చేందుకు ఓ మాజీ డీజీపీతో పాటు గత ప్రభుత్వంలో నిఘా విభాగంలో పనిచేసిన ఓ ఉన్నతాధికారి వాంగ్మూలాలను కూడా ఇటీవల సిట్ సేకరించినట్లు సమాచారం. గత ప్రభుత్వంలో సీఎంవోలో(ముఖ్యమంత్రి కార్యాలయం), హోంశాఖలో పనిచేసిన ఉన్నతాధికారుల నుంచీ వాంగ్మూలాలు తీసుకుంది. ఆయా అంశాలన్నిటినీ క్రోడీకరించడంతో పాటు దర్యాప్తులో తేలిన సమాచారం ఆధారంగానే బీఆర్ఎస్ ముఖ్యుల్ని నిందితులుగా చేర్చుతూ అనుబంధ అభియోగపత్రాన్ని రూపొందించినట్లుగా తెలుస్తోంది. తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ వ్యవహారంలో ఆ ముగ్గురు నాయకుల పాత్ర ఏమిటనేది అభియోగపత్రంలో సిట్ కూలంకషంగా పొందుపరిచినట్లు సమాచారం. ప్రభాకర్‌రావు నియామకంలోనే మతలబు దాగి ఉందని మొదటి నుంచీ అనుమానిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం, ఆ దిశగా దర్యాప్తు చేసి వీరిలోని ఓ ప్రముఖుడి పాత్రను నిగ్గు తేల్చినట్లు సమాచారం. అలాగే బీఆర్ఎస్?కు ఎలక్టోరల్ బాండ్ల విషయంలో మరొకరిని ఎవరిపై అక్రమంగా నిఘా ఉంచాలనే విషయంపై ఆదేశాలివ్వడంలో ఇంకొకరి పాత్రపై ఆధారాలను సేకరించినట్లు సమాచారం. వీరితోపాటు మరో కీలక మాజీ ప్రజాప్రతినిధినీ గతంలో విచారించినప్పటికీ ఆయన పేరును మాత్రం అభియోగపత్రంలో చేర్చలేదని తెలిసింది.

## క్రీడాభివృద్ధికి కొత్త ప్రణాళికలు

-మొదటిపేజీ తరువాయి

చర్చించనున్నారు. తెలంగాణలో ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలను తీసుకురావడం, యువతలో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించడం, క్రీడారంగాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన చేపట్టనున్నారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు విదేశీ పర్యటన చేయనున్నారు. హైదరాబాద్ నుంచి ముందుగా యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)కు, అక్కడి నుంచి అమెరికాకు సీఎం వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

**ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం**

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి సలహాదారు కె.రామకృష్ణారావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఆయా దేశాల్లో ప్రభుత్వ, విద్యా, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులతో సమావేశాలు నిర్వహించి తెలంగాణ అభివృద్ధికి అవసరమైన సహకారంపై చర్చించనున్నారు.

**ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలతో చర్చలు**

యూకే, అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ముఖ్యమంత్రి సందర్శించనున్నారు. తెలంగాణలో ఉన్నత విద్యను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లే దిశగా విద్యాసంస్థల ప్రతినిధులతో సమావేశమై పరస్పర అవగాహన ఒప్పందాలు (వీశీఖ) కుదుర్చుకునే అవకాశాలున్నాయి. ఇప్పటికే కొన్ని విదేశీ విశ్వవిద్యాలయాలు తెలంగాణలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో, మరిన్ని ప్రముఖ సంస్థలను రాష్ట్రానికి ఆహ్వానించే ప్రయత్నాలు జరగనున్నాయి.

**అంతర్జాతీయ భాగస్వామ్యం**

రాష్ట్రంలో ఇప్పటికే స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటైన నేపథ్యంలో, అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థలను తెలంగాణకు తీసుకురావడంపై కూడా ఈ పర్యటనలో ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు ఆధునిక శిక్షణ అందించే విధంగా విదేశీ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ యువత ఒలింపిక్స్ సహా అంతర్జాతీయ క్రీడల్లో పతకాలు సాధించాలని రేవంత్ రెడ్డి పలు మార్లు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో యూకే, అమెరికాలోని ప్రముఖ క్రీడా అకాడమీలు, శిక్షణా కేంద్రాలను సందర్శించి అక్కడ అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయనున్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా మౌలిక వసతులు, శిక్షణా వ్యవస్థలను అభివృద్ధి చేసే అంశాలపై నిపుణులతో చర్చించే అవకాశముంది.

**తెలంగాణ అభివృద్ధికి కొత్త అవకాశాలు**

ఈ విదేశీ పర్యటన ద్వారా విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడా రంగాల్లో తెలంగాణకు ప్రపంచస్థాయి భాగస్వామ్యాలను తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు, ప్రముఖ విశ్వవిద్యాలయాల సహకారం, ఆధునిక శిక్షణా విధానాల అమలు ద్వారా రాష్ట్ర యువతకు కొత్త అవకాశాలు కల్పించడంతో పాటు తెలంగాణను విద్యా, నైపుణ్యాలు, క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ పర్యటన కీలకంగా మారే అవకాశం ఉంది.

## మిల్లర్లు మింగిన ధాన్యం విలువ రూ. 6,630.74 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వానికి రావాల్సి ఉంది. ఇందులో 2022--23 రబీకి సంబంధించి 15.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటికీ రికవరీ కాలేదు. దాని విలువ ఏకంగా రూ.3,572 కోట్లు. ఇదే సీజన్‌లో ఏకంగా రూ.8,069 కోట్ల విలువైన 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాయం చేస్తే, ప్రభుత్వం రికవరీ సంస్థలను పెట్టి మరీ రూ.4,497 కోట్ల విలువైన 22.07 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం లేదా దానికి సమానమైన నగదును రికవరీ చేసింది. తాజాగా గత ఖరీఫ్‌లో అప్పగించిన సన్నధాన్యం నుంచి కూడా సుమారు రూ.500 కోట్ల విలువైన ధాన్యం మాయం చేయగా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడుల ద్వారా రూ.250 కోట్ల మేర రికవరీ చేశారు.

**రికవరీ లోటుపై మంత్రి ఆగ్రహం**

మంగళవారం సచివాలయంలో మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 2014 నుంచి ఇప్పటి వరకు మిల్లర్లు దోచేసిన రూ.వేలకోట్ల విలువైన ధాన్యం, సీఎంఆర్‌లపై సమీక్షించారు. కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ డీఎస్.చౌహాన్, పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్‌తో పాటు ఇతర ముఖ్యమైన అధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ రూ.వేలకోట్ల విలువైన ధాన్యం గల్లంతు కావడం, కస్టమ్ మిల్లింగ్ రైస్ దారి మళ్లడంపై తీవ్రంగా స్పందించారు. 2014 నుంచి ఇప్పటి వరకు ఏ సంవత్సరంలో ఏ సీజన్‌లో ఎంత మొత్తం ధాన్యాన్ని మిల్లర్లు మాయం చేస్తే, ప్రభుత్వం ఎంత మేర రికవరీ చేసిందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి అధికారులకు వివరించారు. మిల్లర్లు మాయం చేసిన ధాన్యంలో సగానికి పైగా రికవరీ చేయించినప్పటికీ, మిగతా మొత్తాన్ని ఎందుకు వసూలు చేయలేకపోతున్నారని అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. ధాన్యాన్ని దారి మళ్లించే, కస్టమ్ మిల్లింగ్ ఒప్పందాలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై విజిలెన్స్ దాడులు మరింత ముమ్మరం చేస్తామని, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు బ్లాక్‌లిస్టింగ్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ హెచ్చరించారు. డిఫాల్ట్ మిల్లర్లకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన పరిమిత గడువు వల్ల ఇప్పటికే గణనీయమైన రికవరీలు జరిగాయని అధికారులు వివరించగా, మిగిలిన ప్రతి కేసును మిల్లర్ వారీగా సమీక్షించి గడువు నిర్ధారిస్తూ ప్రత్యేక రికవరీ కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు.

## ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ 'టీ-ఫైబర్' ఇంటర్నెట్





-మొదటిపేజీ తరువాయి

నిర్ణయాలు ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, టీ-ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశం సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నిర్దేశిత గడువులోగా (సెప్టెంబర్ 1) రాష్ట్రంలోని అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 1వ తేదీ తర్వాత ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా ప్రైవేట్ ఇంటర్నెట్ ఆపరేటర్లను ఉపయోగిస్తే, వారికి ఎలాంటి ప్రభుత్వ బిల్లులు చెల్లించబోమని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకట్ట వేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం చలామణిలో ఉన్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను రాబోయే నెల రోజుల్లోగా పూర్తిగా టీ-ఫైబర్ పరిధిలోకి బదిలీ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల ప్రభుత్వ శాఖల మధ్య సమాచార మార్పిడి మరింత వేగవంతం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ'కి కూడా పూర్తిస్థాయిలో నాణ్యమైన టీ-ఫైబర్ ఇంటర్నెట్ సేవలు అందేలా ఇప్పటి నుంచే పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులను నిర్దేశించారు. దీంతో పాటు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సౌకర్యాన్ని చేరవేసే ఇంటింటికి ఇంటర్నెట్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, అనుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని టీ-ఫైబర్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

మన తొలివెలుగు

# మారుతున్న రాజకీయాలు

ఒకప్పుడు రాజకీయాల్లో ప్రజల మనసు గెలవాలంటే పాదయాత్రే ప్రధాన ఆయుధంగా ఉండేది. వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ద్వారా నాయకులు తమ రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునేవారు. కానీ కాలం మారుతోంది? రాజకీయ కమ్యూనికేషన్ కూడా మారుతోంది. ఇప్పుడు జాబ్ మేళాలు, మెడికల్ క్యాంపులు, మహిళా సమావేశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ కావడం వంటి కొత్త పద్ధతులు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. మరి నిజంగానే పాదయాత్రల యుగానికి ప్రత్యామ్నాయం వచ్చిందా?తెలుగు రాష్ట్రాల్లో గత రెండు దశాబ్దాలుగా పాదయాత్రలు రాజకీయ విజయానికి కీలక వ్యూహంగా నిలిచాయి. 2003లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేపట్టిన పాదయాత్ర, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు నిర్వహించిన "వస్తున్నా మీ కోసం", వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన "ప్రజా సంకల్ప యాత్ర" వంటి కార్యక్రమాలు రాజకీయంగా పెద్ద మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడానికి ఇవి సమర్థమైన వేదికలుగా మారాయి.అయితే ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియా విస్తరణతో నాయకుడు ఒక గ్రామంలో చేసిన కార్యక్రమం క్షణాల్లోనే లక్షల మందికి చేరుతోంది. దీంతో ప్రజలను కలవడానికి పాదయాత్ర ఒక్కటే మార్గం కాదనే భావన బలపడుతోంది. ఇక ప్రజల అంచనాల్లో కూడా మార్పు కనిపిస్తోంది. "ఎంత నడిచారు?" అనే ప్రశ్న కంటే "ఏం చేశారు?" అనే ప్రశ్నకు ఇప్పుడు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. ముఖ్యంగా యువత ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై నాయకుల చర్యలను గమనిస్తోంది. అందుకే రాజకీయ నాయకులు కూడా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిరంతర ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.ఇటీవలి కాలంలో మెగా జాబ్ మేళాలు, ఉచిత వైద్య శిబిరాలు, మహిళా సంఘాలతో సమావేశాలు, రైతు అవగాహన సదస్సులు, స్కిల్ ట్రైనింగ్ క్యాంపులు, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు వంటి కార్యక్రమాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. ఇవి ఏ ఒక్క పార్టీకి మాత్రమే పరిమితం కాకుండా వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు అమలు చేస్తున్న కార్యక్రమాలుగా మారుతున్నాయి.అదే సమయంలో ప్రచార విధానంలో కూడా గణనీయమైన మార్పు కనిపిస్తోంది.



ఒకప్పుడు పోస్టర్లు, భారీ బహిరంగ సభలు ప్రధాన ప్రచార సాధనాలైతే, ఇప్పుడు రీల్స్, షార్ట్ వీడియోలు, లైవ్ స్ట్రీమింగ్, డిజిటల్ కమ్యూనికేషన్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. స్థానిక స్థాయిలో చిన్న సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలతో నిరంతర సంబంధాన్ని కొనసాగించే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. అయితే రాజకీయ విజయాన్ని ఒక్క అంశంతోనే ముడిపెట్టలేమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. పార్టీ బలం, అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, ఎన్నికల సమయంలో నెలకొనే రాజకీయ వాతావరణం వంటి అనేక అంశాలు కలిసి ఫలితాలను ప్రభావితం చేస్తాయి.భారతదేశంలో డిజిటల్, సోషల్ మీడియా విస్తరణ నేపథ్యంలో, ప్రజా చర్చ మరియు ప్రజాభిప్రాయ స్వయంప్రతిపత్తి సవాలుకు గురయ్యాయి. భారతదేశపు 2019 సార్వత్రిక ఎన్నికలు, నిజమైన డిజిటల్ వినియోగ సమాజంలో జరిగిన మొట్టమొదటి జాతీయ ఎన్నికలు. ఈ ఎన్నికలలో, ఓటర్లలో సుమారు సగం మందికి డిజిటల్ మార్గాలు అందుబాటులో ఉండగా, మరో మూడో వంతు మందికి సోషల్ మీడియా అందుబాటులో ఉంది. ప్రపంచ పోకడకు అనుగుణంగా, భారతీయ రాజకీయ నాయకులు తమ మద్దతుదారులతో నేరుగా మమేకమవ్వడానికి, రోజువారీ రాజకీయ సంభాషణల కోసం సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. జిటల్ వేదికలపై కార్యకలాపాలను, అలాగే అవి విస్తృత రాజకీయ సమీకరణ నుండి ఏ విధంగా విడదీయరానివిగా ఉన్నాయో విశ్లేషిస్తుంది.ఔజూలోని దక్షిణాసియా అధ్యయనాల సంస్థ మరియు కొన్రాడ్ అడెనార్ స్టిఫ్టుంగ్ నిర్వహించిన ఒక వర్క్‌షాప్‌లో ఈ పత్రాల ముసాయిదా ప్రతులు సమర్పించబడ్డాయి."ప్రధాన మీడియా స్రవంతిని బీజేపీ తన నియంత్రణలోకి తీసుకుంది" అని కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం హెడ్ సుప్రియా శ్రీనేత్ అన్నారు.మా నిధులను స్తంభింపచేశారు. ప్రకటనలపై ఖర్చు పెట్టేందుకు మా దగ్గర డబ్బులు లేవు" అని ఆమె అన్నారు. ఎన్నికలకు ముందుగా ఆదాయపు పన్ను విభాగం తీసుకున్న చర్యల గురించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం రాజకీయ ప్రతీకారం తీర్చుకుంటోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే, దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా పనిచేస్తున్నాయని, దీనిలో తమ పాత్రేమీలేదని ప్రభుత్వం అంటోంది."ఇలాంటి ఇబ్బందుల నడుమ ఓటర్లను చేరుకునేందుకు ఇన్‌ఫ్లూయెన్సర్లు వారధిలా పనిచేస్తున్నారు. మా పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసం ఉండేవారితోపాటు మా వర్క్‌ను సోషల్ మీడియాలో షేర్ చేయాలనుకునేవారితో మేం కలిసి పనిచేస్తున్నాం" అని ఆమె చెప్పారు.సోషల్ మీడియాను ప్రజాస్వామ్యీకరించడంలో ఇన్‌ఫ్లూయెన్సర్లు సాయం చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మాజీ పొలిటికల్ అడ్వైజర్ అంకిత్ లాల్ అన్నారు.ద దేశ్‌భక్త్ యూట్యూబ్ చానెల్ నడిపే మాజీ జర్నలిస్టు ఆకాశ్ బెనర్జీ మాట్లాడుతూ ఇన్‌ఫ్లూయెన్సర్లు తమ హద్దులను చెరిపేసుకుంటూ ఒక్కో అడుగు ముందుకు వెళ్తున్నారని చెప్పారు.జర్మనీ నుంచి యూట్యూబ్ చానెల్ నడిపిస్తున్న ధ్రువ్ రాఠీ తాజాగా చేసిన 'ఈజ్ ఇండియా బికమింగ్ ల డిక్టేటర్‌షిప్?' వీడియోను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఆ వీడియోకు ఇప్పటివరకూ 24 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. దీనిపై ప్రభుత్వం స్పందించలేదు.'ఆ వీడియో తర్వాత డిక్టేటర్‌షిప్ అనే పదంపై చాలా చర్చ కొనసాగింది. ఇలా జరగడం నేను ముందెన్నడూ చూడలేదు" అని బెనర్జీ అన్నారు.ఇన్‌ఫ్లూయెన్సర్స్‌గా మా పని కేవలం కిటికీ తెరిచి వర్షం పడుతుందో లేదో చూడటం మాత్రమే కాదు.

# బీజేపీకి బాంకీపూర్ గుణపాఠం



బీహార్ చరిత్రలో తొలిసారిగా అధికారం చేపట్టిన బీజేపీకి ఆ సంతోషం ఎంతోకాలం నిలువలేదు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ దశాబ్దాల కంచుకోట బద్దలైంది. ఎన్నికల వ్యూహకర్తగా ప్రసిద్ధుడైన 'జన్ సురాజ్' పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ బాంకీపూర్ అసెంబ్లీ ఉపఎన్నికలో అధికార పార్టీ అభ్యర్థిని భారీ తేడాతో ఓడించి సంచలనం సృష్టించారు. ఉపఎన్నికలో జయాపజయాల ఫలితాలు సాధారణ ఎన్నికల్లో ప్రతిఫలించవన్న వాదన పాక్షిక సత్యమే. కానీ ఎన్నో సందర్భాల్లో అధికార పార్టీలకు ప్రమాదఘంటికలు మోగించినవి ఉపఎన్నికలే. బాంకీపూర్ ఉపఎన్నికలో పరాజయంతో అధికార పార్టీకి ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో తక్షణ ప్రమాదం ఏదీ లేకపోయినప్పటికీ త్వరలో జరుగనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఫలితం ప్రభావం చూపిస్తుందన్న వాదనను కొట్టిపారేయలేం. జెన్ జీ ఉద్యమం ఊపం దుకున్న తరుణంలో బాంకీపూర్ ఉపఎన్నిక ఫలితం ప్రాధాన్యం సంతరించుకున్నది. సర్వసాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉప ఎన్నికల్లో అధికార పార్టీదే పైచేయిగా ఉంటుంది. కానీ ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు ఆ పప్పులు ఉడకవు. అధికార పార్టీ పరాజయాలు, గెలిచిన తగ్గిపోయిన ఓట్ల శాతాలు, సర్వశక్తులు మోహరించినా స్వల్ప తేడాతో గట్టెక్కడాలు ప్రజల్లో వస్తున్న మార్పునకు సంకేతంగా.. ఒక హెచ్చరికగానే భావించాలి. దేశ రాజకీయ చరిత్రలో ఉప ఎన్నికలు భవిష్యవాణిని వినిపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరిగి 9 నెలలైనా పూర్తికాలేదు. ఆ ఎన్నికల్లో బాంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి నితిన్ నబీ 52 వేల మెజారిటీతో గెలిచారు. ఆ తర్వాత ఆయన ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా, రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేశారు. కాగా, బాంకీపూర్ ఉపఎన్నికలో బీజేపీ విజయం నల్లేరు మీద నడకేనని అంతా అనుకున్నారు. కానీ అప్పుడే ఎంత మార్పు. ఈ అసెంబ్లీ స్థానం నుంచి నితిన్ నబీన్ 2010 నుంచి వరుస విజయాలు సాధిస్తూ వస్తున్నారు. నవీన్ తండ్రి కిశోర్ కూడా నాలుగుసార్లు పాట్నా వెస్ట్ పేరుతో ఉన్న అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు.

ఈ నేపథ్యంలో ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. ఎన్నికల రంగంలోకి కొత్తగా దిగిన ప్రశాంత్ కిశోర్ చేతిలో ఓడిపోవడం ఆ పార్టీ నేతలకు మింగుడు పడడం లేదు. ఎన్నికల ప్రచార సందర్భంగా బాంకీపూర్‌లో 'కుక్కనో పిల్లినో నిలబెట్టినా గెలుస్తుంది' అని ధీమా వ్యక్తం చేసిన బీజేపీ నేతలు ఇపుడు ఓటమి కారణాల విశ్లేషణలో మునిగి తేలుతున్నారు.

2025 చివర్లో జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో బాంకీపూర్‌లో బీజేపీకి వచ్చిన ఓట్లు 98,299. కానీ తొమ్మిది నెలలకే జరిగిన ఈ ఉపఎన్నికలో ఆ పార్టీ అభ్యర్థికి వచ్చిన ఓట్లు 44,794. తేడా ఐదో పదో కాదు ఏకంగా 54 వేల ఓట్లు. ఓట్ల శాతం 63 నుంచి 34కు పతనమైన దైన్యస్థితి. పాట్నా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిదే బాంకీపూర్ నియోజకవర్గం. ఉద్యోగులు, వ్యాపారులు, విద్యాధికులు ఎక్కువ ఉండే ప్రాంతం. గంగా నదికి దక్షిణతీరం వైపు ఉన్న బాంకీపూర్ గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం. సహజంగానే ఇవి బీజేపీకి అనుకూలించే అంశాలు. కనుకనే మూడు దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయించింది. కానీ పీకే ప్రయోగించిన బీహార్ అస్తిత్వ నినాదం ముందు వెలవెలబోయింది.

ఎన్నికల వ్యూహకర్తగా దేశంలో బీజేపీ సహా ఎన్నో రాజకీయ పార్టీల విజయాల్లో కీలక పాత్ర పోషించిన పీకే సొంతంగా 'జన్ సురాజ్' పార్టీని 2024 చివర్లో స్థాపించి అనతికాలంలోనే ఉనికిని చాటుకున్నారు. 'కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు పుడతాడు' అన్నట్లు పీకేకి జెన్ జీ తరం వెన్నుదన్నుగా నిలచింది. దానికి తోడు ఆయన 'జై బీహార్ నినాదం', ఇక్కడి ప్రజల వలస బతుకుల పట్ల స్పందించిన తీరు, ప్రధానంగా నిరుద్యోగంపై, ప్రభుత్వంపై ఎక్కుపెట్టిన విమర్శలు బాంకీపూర్ వాతావరణాన్ని పూర్తిగా మార్చేశాయి.

మరోవైపు ఉద్యమిస్తున్న యువతరాన్ని, నిరుద్యోగులను కించపరుస్తూ బీజేపీ సోషల్ మీడియా దేశద్రోహులతో, మతోన్మాద శక్తులతో అంటగడుతూ చేసిన ప్రచారం బెడిసి కొట్టింది. పాట్నా నగరం, ఇతర ప్రాంతాల్లో ఉన్న యువతరం బాంకీపూర్‌పై దండెత్తింది. ఇతర రాష్ట్రాలతో పోల్చుకున్నప్పుడు అతిపెద్ద రాష్ట్రమైన బీహార్ అన్ని రంగాల్లో వెనుకబడిపోవడం యువత ఆగ్రహానికి కారణమైంది. బీజేపీ ఓటమి, ప్రశాంత్ కిశోర్ ఎన్నిక ఆ రెండు పార్టీలకు సంబంధించిన అంశం కాదు. నిస్తేజమైన ప్రభుత్వాలకు, యువతరానికీ మధ్య జరిగిన పోరాటంగానే భావించాలి. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ బాంకీపూర్ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని ఇపుడు తాను అన్నమాట నిలబెట్టుకుంటుందో లేదో చూడాలి. 1990 నుంచి 2025 దాకా 35 ఏండ్లపాటు బీహార్‌ను ప్రాంతీయ పార్టీలైన లాలు ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్‌జేడీ, నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ పార్టీలే పరిపాలించాయి. ఇన్నాళ్లకు జాతీయ పార్టీ బీజేపీకి అవకాశం వచ్చింది. ఒకప్పుడు నితీష్ వెంట నడిచిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో పైచేయి సాధించి నితీష్‌ను తన వెంట తిప్పుకొంటున్నది. లాలూ ప్రసాద్ యాదవ్ శకం ముగిశాక ఆర్‌జేడీ బలహీనపడింది. కాంగ్రెస్, కమ్యూనిస్టులు బీహార్ రాజకీయాలను శాసించే స్థితిలో లేరు. ఈ నేపథ్యంలో బీహార్ తమదే అనుకుంటున్న బీజేపీకి జన్ సురాజ్ పార్టీ ఒక ప్రాంతీయ రాజకీయ శక్తిగా నూతనంగా ఆవిర్భవించి సవాల్ విసిరింది. ఆ పార్టీ అధినేత పీకే విజయం కొత్త రాజకీయ సమీకరణాలకు తెరదీసింది.

# మాటతప్పి అడ్డగోలు వాదనలేంది!

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కేవలం అధికార మార్పిడికి జరిగే ప్రక్రియ మాత్రమే కాదు. అవి ప్రజల ఆశలు, ఆకాంక్షలు, అవసరాలు, భవిష్యత్తు లక్ష్యాలకు రాజకీయ రూపం ఇచ్చే గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థ. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రకటించే డిక్లరేషన్లు, మ్యానిఫెస్టోలు, హామీలు ప్రజలను ఆకర్షించేందుకు చేసే ప్రచార ప్రకటనలు మాత్రమే కాదు, అవి ప్రజలతో కుదుర్చుకునే ఒక సామాజిక ఒప్పందం. ప్రజలు ఓటు వేయడం అంటే ఆ హామీలను విశ్వసించి, తమ భవిష్యత్తును ఆ పార్టీకి అప్పగించడం. అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడం ప్రభుత్వాలకు రాజకీయ, నైతిక బాధ్యత. అయితే పార్టీల హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత మరుగునపడిపోవడం బాధాకరం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన డిక్లరేషన్‌లు దిక్కులేకుండా పోయాయి. ఎన్నికల ముందు వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తామని, వారి వృత్తులకు పునరుజ్జీవం కల్పిస్తామని, విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని కాంగ్రెస్ నాయకత్వం గొప్పలు చెప్పింది. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా గీత కార్మికులు, నేతన్నలు, గంగపుత్రులు, ముదిరాజ్‌లు, యాదవులు, విశ్వకర్మలు, రజకులు వంటి అనేక బీసీ, ఎంబీసీ, వృత్తి వర్గాలకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే కార్యాచరణ ప్రారంభిస్తామని నమ్మబలికింది. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు గడచినా హామీలు అమలుకు నోచుకోలేదు. కాంగ్రెస్ అసలు రంగు బయటపడటంతో బీసీ సంఘాలు, మేధావులు, ప్రజా ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి హామీకీ ప్రజలు లెక్క అడగడం సహజం. హామీలు అమలయ్యాయా లేదా అని నిర్ధారించే బాధ్యత కూడా పాలకులదే. బీసీల సంక్షేమానికి ప్రతి ఏడాదీ రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించిన కాంగ్రెస్, ఇప్పటివరకు ఎంత మొత్తం ఖర్చు చేసింది? ఏ పథకాల ద్వారా ఎంతమంది లబ్ధి పొందారు? ఎంతమేరకు వృత్తిపరమైన సాయం అందింది? అనే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం ఇవ్వాల్సి ఉన్నది. సంక్షేమం గురించి ప్రకటనలు చేయడం కంటే, ఖర్చు చేసిన ప్రతి రూపాయిపై ప్రజలకు జవాబుదారీతనంతో లెక్క చెప్పడం ప్రభుత్వ బాధ్యత. బీసీలకు సంబంధించి ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే చుట్టూ అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బీసీల జనాభాను తక్కువగా నమోదు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరించి ఉంటే ఆ నివేదికను ప్రజలకు ఎందుకు వెల్లడించడం లేదు? ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే. ప్రజాస్వామ్యంలో సమాచారాన్ని దాచిపెట్టడం అనుమానాలకు తావిస్తుంది. నివేదికలను బహిర్గతం చేసి ప్రజల అభిప్రాయా లను స్వీకరించాలి. విద్యార్థుల సమస్యల పరిష్కారంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నది. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు కళాశాలల ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. బీసీల మాదిరిగానే దళితుల సంక్షేమానికి సంబంధించిన హామీల అమలు కూడా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చేవెళ్ల సభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో దళితులకు హామీల వర్షం కురిపించారు. విద్య, ఉపాధి, గృహనిర్మాణం, ఆర్థిక స్వావలం బన, సామాజిక సాధికారతకు కొత్త దిశను చూపిస్తామని ప్రకటించారు. ఆ హామీలను దళిత వర్గాల ప్రజలు నమ్మి మోసపోయారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు గడచినా ఆ డిక్లరేషన్‌లోని హామీలు అమలుకు నోచుకోలేదు. ఎస్సీలకు రిజర్వేషన్లను 18 శాతానికి పెంచుతామని ప్రకటించిన హామీ ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణానికి రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిన హామీ కూడా అమలుకు దూరంగానే ఉన్నది. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ నిధుల విడుదలలో జాప్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో మౌలిక వసతుల సమస్యలు అన్నీ కలిపి విద్యార్థుల్లో ఆందోళన పెంచుతున్నాయి. విద్య అనేది ఒక తరం భవిష్యత్తును నిర్ణయించే రంగం. అలాంటి రంగంలో జాప్యాలు సమాజానికే నష్టాన్ని కలిగిస్తాయి. దళితుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి పరిశోధనలు చేసి ప్రభుత్వాలకు విధాన సూచనలు అందించాల్సిన సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ భవన నిర్మాణం కూడా ఆశించిన వేగంతో ముందుకు సాగకపోవడం ప్రశ్నలు రేకెత్తిస్తున్నది. దళిత కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బ్యాంకు లింకేజీలు, పూచీకత్తులు లేకుండా ఒకేసారి ఆర్థిక సాయం అందించడం ద్వారా అనేక కుటుంబాలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేశాయి. దీనికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ 'అంబేద్కర్ అభయహస్తం' పేరుతో ప్రతి దళిత కుటుంబానికీ రూ.12 లక్షల ఆర్థిక సా యం అందిస్తామని నమ్మబలికింది. ఆ పథకానికి సంబం ధించిన స్పష్టమైన బడ్జెట్ కేటాయింపులు, అమలు కార్యాచరణ ఇప్పటికీ ప్రజల ముందుకు రాకపోవడం దళిత వర్గాల్లో నిరాశను పెంచుతున్నది. ప్రజా సంఘాలు, మేధావులు, బీసీ, ఎస్సీ సంఘాలు ప్రస్తావిస్తున్న సందేహాలకు ప్రభుత్వం వాస్తవాలతో సమాధానం ఇవ్వాలి. ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకునేది నేతల ప్రసంగాలు వినడానికి కాదు, తమ జీవితాల్లో మార్పు చూడడానికి. కాంగ్రెస్ ఎన్నికల హామీలు కేవలం ప్రచార పత్రాలుగా మిగిలిపోవడంతో ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. రెండున్నరేండ్లలో కాంగ్రెస్ నేతలు హామీల అమలును విస్మరించి, ఇంకా మభ్యపెట్టే అడ్డగోలు వాదనలు వినిపిస్తున్నారు. ప్రజలు గుర్తుంచుకునేది హామీలు ఇచ్చిన నాయకులను కాదు, ఆ హామీలను నెరవేర్చిన పాలకులను. అందుకే ప్రజాస్వామ్యంలో మంచి పాలనకు అసలైన కొలమానం ప్రచార సభలు కాదు, అమలైన విధానాలు. గుంపు మేస్త్రీ మాటలు ప్రజల కడుపు నింపవు. జనాల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేది ఆచరణ మాత్రమే. నెరవేర్చిన హామీలు, జవాబుదారీతనంతో కూడిన పాలన, పారదర్శక పరిపాలనే నిజమైన అభివృద్ధికి బాటలు వేస్తాయి. అదే ప్రజాస్వామ్యానికి అసలైన అర్థం, అదే రాజకీయాల అసలైన విలువ తీసుకోవాల్సిన అవసరం పాలకులకులపై ఉన్నది.

# జార్ఖండ్ లో రోడ్కెక్కున విద్యార్థులు

వేలాదిమంది విద్యార్థులు. చేతిలో ప్ల కార్డులు.. అందరివి ఒకటే నినాదాలు.. మాకు న్యాయం జరగాలి.. అక్రమాలకు పాల్పడిన అధికారులు జైలుకు వెళ్లాలి.. విద్యార్థుల గోస పట్టని ప్రభుత్వం దిగిపోవాలి.. మొన్ననే కదా జంతర్ మంతర్ వద్ద నీట్ విద్యార్థులు ఆందోళన చేసింది. పోలీసులతో గొడవపడి.. తాము అనుకున్నది సాధించింది. కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన దేశవ్యాప్తంగా ఉన్న యువత అగ్రహానికి ప్రతీకగా నిలిచింది. ఇటీవల చాలా రాష్ట్రాలలో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు సంబంధించిన ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయి. ఈ ఘటనల వెనుక ఉన్న వ్యక్తులను శిక్షించాలని.. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. చాలామంది విద్యార్థులు రోడ్లమీదకి వచ్చి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి నిరాహార దీక్షలు చేస్తున్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం మీద తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.తాజాగా ఝార్ఖండ్ రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు రోడ్లమీదకి వచ్చారు. అక్కడి ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్లు చేస్తున్నారు. దీనికి కాక్రోచ్ జనతా పార్టీ సపోర్ట్ చేస్తుంది.. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో క్లీన్ జెపిఎస్సి పేరుతో వేలాది మంది విద్యార్థులు నిరవధికంగా నిరాహార దీక్ష చేస్తున్నారు. విద్యార్థి సంఘం నాయకుడు దేవేంద్రనాథ్ మహా ఆధ్వర్యంలో ఈ ఆందోళన మొదలైంది.. దీనంతటికీ ప్రధాన కారణం జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్.. జార్ఖండ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల్లో భారీగా అక్రమాలు.. ప్రశ్నా పత్రాలు లీకేజీ జరిగాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. రాజధాని రాంచీలో విద్యార్థులు ఉద్యమాన్ని ఉధృతం చేశారు.. ఏప్రిల్ 19న ఈ పరీక్ష నిర్వహించారు. ఫలితాలను జూలైలో విడుదల చేశారు. నిర్ణీత మార్కులను ప్రకటించకపోవడంతో స్టూడెంట్స్ లో ఆగ్రహం మొదలైంది. దీనికి తోడు ఓఎంఆర్ షీట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మెయిన్స్ పరీక్షను.. పరీక్షలను వాయిదా వేసింది. దీంతో పోస్టుల భర్తీ ప్రక్రియ ఆగిపోయింది. ఈ వివాదం ముదిరిపోవడంతో జెపి ఎస్ఎస్సి చైర్మన్ తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఈ వ్యవహారం మీద విచారణకు ఆదేశించారు. 11 మందిని అరెస్ట్ చేయించారు. అయితే ప్రభుత్వ చర్యల మీద విద్యార్థులు సానుకూలంగా లేరు.. వారంతా సీబీఐ దర్యాప్తును కోరుతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో న్యాయం చేయలేకపోతే ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని.. ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## బిజినెస్

### రూ.2,000 దాటిన యూపీఐ పేమెంట్లపై చార్జీలు.. కొత్త చట్టంపై కసరత్తు చేస్తున్న కేంద్రం




దేశంలో ప్రస్తుతం యూపీఐ సేవల వినియోగం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు యూపీఐ సేవలన్నీ ఉచితమే. కానీ, ఇకపై ఈ విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. యూపీఐ సేవలపై స్వల్ప ఫీజు వసూలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దీనికోసం చట్టంలో మార్పులు తీసుకురానుంది. యూపీఐ పేమెంట్స్‌కు సంబంధించి అమలులో ఉన్న పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్‌కు పార్లమెంట్‌లో సవరణలు చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ సవరణ చట్టం అమలులోకి వస్తే యూపీఐ లావాదేవీలపై పరిమితమైన ఛార్జీలు విధిస్తారు. ప్రస్తుతానికి మాత్రం ఎలాంటి ఛార్జీలు విధించడం లేదు. కొత్త చట్టం ద్వారా పేమెంట్ ఇండస్ట్రీ వర్గాల ఎప్పటినుంచో కోరుతున్న మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) అమలు చేస్తారు. ఈ ప్రతిపాదిత చట్టం ప్రకారం రూ.2,000 అంతకన్నా ఎక్కువ పేమెంట్స్‌పై 0.3 నుంచి 0.5 శాతం వరకు ఛార్జీ వసూలు చేస్తారు. అయితే, ఈ ఛార్జీని వినియోగదారుడు చెల్లించాల్సిన అవసరం లేదు. పేమెంట్ అందుకున్న వ్యాపారులు మాత్రమే ఈ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అంటే, కొత్త చట్టం ద్వారా యూపీఐ వినియోగదారులపై ఎలాంటి ఛార్జీలు, భారం పడదు. వ్యాపారులు మాత్రమే ఆ మొత్తం చెల్లించాలి. అది కూడా వార్షికాదాయం రూ.1.5 కోట్లు దాటిన వ్యాపారులే. చిన్న వ్యాపారులపై దీని ప్రభావం ఉండదు. భారీ వ్యాపారం చేసే వారిపైనే భారం పడుతుంది. ఈ చట్టం ప్రస్తుతం ప్రతిపాదన దశలోనే ఉంది. దీన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఒకవేళ దీన్ని అమలు చేయాలనుకున్నా.. ఎలా అమలుచేయాలి, దీని చట్టబద్ధత వంటి అంశాలపై పరిశీలన జరుగుతోంది. న్యాయపరమైన అంశాల్ని నిపుణులు పరిశీలిస్తున్నారు. ఆ తర్వాతే ఇది పార్లమెంట్‌లో సవరణకు వస్తుంది. అంతవరకు ప్రస్తుతం అమలవుతున్న విధానంలో ఏ మార్పూ లేదు. వినియోగదారులతోపాటు, వ్యాపారులు కూడా అదనంగా ఎలాంటి ఛార్జీలు చెల్లించనవసరం లేదు.

### సెబీకి ఎన్‌ఎస్‌ఈ రూ. 715 కోట్ల చెల్లింపు




పబ్లిక్ ఇష్యూకి వస్తున్న నేపథ్యంలో కో--లొకేషన్, డార్క్ ఫైబర్ కేసుల వివాదాన్ని నేషనల్ స్టాక్ ఎక్ఛ?్సచంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సెటిల్ చేసుకుంది. ఇందుకోసం మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి రూ. 714.74 కోట్లు చెల్లించినట్లు తెలిపింది. మొత్తం రూ. 1,491.21 కోట్లకి సెటిల్ చేసేందుకు సెబీ నుంచి సూత్రప్రాయ అనుమతులు లభించడంతో ఈ మేరకు చెల్లింపులు జరిపినట్లు వివరించింది. ఇప్పటికే రూ. 776.47 కోట్లు డిపాజిట్ చేయగా మిగతా మొత్తాన్ని తాజాగా చెల్లించినట్లు పేర్కొంది. రెండు కేసులను రూ. 1,387.39 కోట్లకు సెటిల్ చేసుకునేలా ముందుగా ప్రతిపాదించిన ఎన్‌ఎస్‌ఈ, ఆ తర్వాత దాన్ని రూ. 1,491.21 కోట్లకు సవరించింది. ఐపీవో ద్వారా ఎన్‌ఎస్‌ఈ దాదాపు రూ. 30,000 కోట్లు సమీకరించే యత్నాల్లో ఉంది.

## హమ్మయ్య ఎట్టకేలకు దిగొచ్చాయి!

# తగ్గిన కూరగాయల ధరలు



హైదరాబాద్‌లోని ప్రజలకు ఇదో ఊరటనిచ్చే వార్తనే చెప్పాలి. ఎందుకుంటే గత కొన్ని రోజుగా ముట్టుకుంటే అంటుకుంటాయోమో అనే స్థాయిలో ఉన్న కూరగాయల ధరలు ఇప్పుడు దిగొచ్చాయి. గత రెండు మూడు వారాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో కాపు కూడా పెరిగిన రైతు మార్కెట్‌లకు వచ్చే కూరగాయల సరఫరా కూడా పెరిగింది. దీంతో అవసరారిని సరిపడా కూరగాయలు అందుబాటులో ఉండడంతో ధరలు కూడా దిగొచ్చాయి. దీంతో హైదరాబాద్‌లోని కుకట్‌పల్లిలోని మోడరన్ అండ్ మోడల్ రైతుబజార్‌తో సహా నగర వ్యాప్తంగా ఉన్న చాలా రైతు బజార్లో కూర గాయల ధరలు ప్రజలకు ఆశించిన మేరే కనిపిస్తున్నాయి. మంగళవారం విక్రయించే రోజువారీ కూరగాయల అధికారిక ధరల జాబితాను ఎస్టేట్ ఆఫీసర్ విడుదల చేశారు. వినియోగదారులకు తాజా కూరగాయలు అందుబాటు ధరల్లో లభించేలా ఈ ధరలను నిర్ణయించినట్లు తెలిపారు. ధరలను ఈ క్రింది విధంగా నిర్ణయించారు.

ప్రధాన కూరగాయలైన టమాటా కేజీ రూ. 17 ఆలుగడ్డ కేజీ రూ.19, ఉల్లిగడ్డ కేజీ రూ. 34 కి విక్రయిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఇక బెండకాయ:రూ.40, వంకాయ:రూ.35 , పచ్చి మిర్చి:రూ.45 , కాకరకాయ:రూ.40, బీరకాయ:రూ.38 , క్యాబేజీ:రూ.18 , క్యారెట్:రూ.41 , గోబిపువ్వు :రూ.25, దోసకాయ:రూ.18, సొరకాయ:రూ.15, పొట్లకాయ:రూ.23 గా విక్రయిస్తున్నారు.

అలాగే దొండకాయ:రూ.45 , బీన్స్:రూ.80 , చిక్కుడుకాయ:రూ.50 , గోరుచిక్కుడు:రూ.35 , బీట్ రూట్:రూ.35 , క్యాప్సికం:రూ.40 కీరా (లోకల్):రూ.23, కీరా రూ.45 విక్రయిస్తున్నారు. ఉల్లిపొరక:రూ.55 , కంద:రూ.40 । చామగడ్డ:రూ.35 । చిలగడ దుంప:రూ.35 , గుమ్మడికాయ:రూ.40 లకు అమ్ముతున్నారు.

ఇక ఇతర దినుసులు, పండ్లు, మసాలా దినుసులు ధరలు చూసుకుంటే.. పాత అల్లం కేజీ రూ.220, వెల్లుల్లి కేజీ:రూ.260 ఎండు మిర్చి:రూ.260, పండు మిర్చి:రూ.80 , చింతపండు:రూ.160 , ఆ కాకరకాయ:రూ.135, ఉసిరి:రూ.100, పల్లికాయ :రూ.70, పర్వల్:రూ.65 , లోబా:రూ.23, కరివేపాకు:రూ.50, బొప్పాయి:రూ.40, పుట్టగొడుగులు రూ. 45లకు విక్రయిస్తున్నారు.

## వరుస లాభాలకు బ్రేక్.. నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు




దేశీయ స్టాక్ మార్కెట్‌లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు రేపు వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దాంతో బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఐటీ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 210.08 పాయింట్లు నష్టపోయి 78,428.95 వద్ద స్థిరపడింది. అదేవిధంగా నిఫ్టీ 159.40 పాయింట్లు క్షీణించి 24,614.90 వద్ద ముగిసింది. రోజంతా నెమ్మదిగా కదులుతూ వచ్చిన నిఫ్టీ, ఒక దశలో 24,428 కనిష్ఠ స్థాయిని తాకింది. నిఫ్టీలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు టాప్ లూజర్లుగా నిలిచాయి. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ రియల్టీ ఇండెక్స్ 2 శాతానికి పైగా పతనమై అత్యధికంగా నష్టపోయింది. నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్, నిఫ్టీ బ్యాంక్ సూచీలు కూడా నష్టాల్లోనే ముగిశాయి. అయితే బ్రాడర్ మార్కెట్‌లో మిశ్రమ ఫలితాలు కనిపించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.29 శాతం నష్టపోగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.23 శాతం లాభపడింది. వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిపై ఆర్‌బీఐ గవర్నర్ చేయబోయే వ్యాఖ్యల కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఈ ప్రకటన తర్వాతే మార్కెట్ దిశ, దశ స్పష్టమవుతాయని భావిస్తున్నారు.

## గాయాలతో బుమ్రా సతమతం..

# గాబరా పడుతున్న టీమ్‌ఇండియా




జస్‌ప్రీత్ బుమ్రా.. ఈ పేసర్ బరిలోకి దిగుతున్నాడంటే ప్రత్యర్థి జట్ల బ్యాటర్ల గుండెల్లో గుబులు పుడుతుంది. స్వింగర్లు, యార్కర్లతో హడలెత్తించే పేస్ గుర్రాన్ని ఎదుర్కొవడానికి స్టార్ బ్యాటర్లు కూడా ఇబ్బందిపడతారు. ఇంతటి నాణ్యమైన బౌలర్ కీలకమైన మ్యాచ్‌లకు అందుబాటులో ఉండట్లేదు. అందుకు కారణం అతను వరుసగా గాయాల బారినపడటం. ఈ ఏడాది ఒక్క టెస్టు కూడా ఆడని బుమ్రా (దీబఎత్థుష్ట్ర).. టీ20 ప్రపంచ కప్ ముగిశాక టీ20ల్లోనూ బరిలోకి దిగలేదు. ఐపీఎల్ తర్వాత నెలన్నరపాటు మైదానానికి దూరంగా ఉన్న అతను.. గత నెలలో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌తో పునరాగమనం చేశాడు. అక్కడ రెండు మ్యాచ్‌లు ఆడి గాయం కారణంగా మూడో మ్యాచ్‌కు అందుబాటులో లేకుండా పోయాడు. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో త్వరలో శ్రీలంకతో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌కు బుమ్రా దూరమయ్యాడు. 2016 జనవరిలో అరంగేట్రం చేసిన బుమ్రా ఇప్పటివరకు గాయం, ఫిట్‌నెస్ సమస్యలతో ఏయే మ్యాచ్‌లు, సిరీస్‌లకు దూరమయ్యాడో ఓ లుక్కేద్దాం.

2022 జులైలో ఇంగ్లాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో వెన్నెముక గాయానికి గురైన జస్‌ప్రీత్ ఆ తర్వాత యూఏఈలో జరిగిన ఆసియా కప్‌నకు దూరమయ్యాడు.

ఆసియా కప్‌నకు దూరమైన బుమ్రా అదే ఏడాది సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగిన సిరీస్‌తో తిరిగి జట్టులోకి వచ్చాడు. అయితే, మళ్లీ వెన్నునొప్పి సమస్య తలెత్తడంతో 11 నెలలపాటు క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఈ స్టార్ పేసర్ అందుబాటులో లేని లోటు 2022 టీ20 ప్రపంచ కప్‌లో స్పష్టంగా కనిపించింది. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో 2022/23 బోర్డర్-గావస్కర్ ట్రోఫీ, తర్వాత జరిగిన ఐపీఎల్ 2023 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అదే ఏడాది ఆస్ట్రేలియాతో డబ్ల్యూటీసీ ఫైనల్ కూడా అందుబాటులో లేడు. ఈ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ 209 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. 2024-25 బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ఐదో టెస్టులో బౌలింగ్ చేస్తున్నప్పుడు బుమ్రా గాయపడ్డాడు. ఆ గాయం నుంచి కోలుకుంటున్న తరుణంలో 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికయ్యాడు. కానీ, నడుము కింది భాగంలో గాయమవడంతో టోర్నీకి దూరమయ్యాడు.

ఇప్పుడు మోకాలి గాయం నుంచి అతడు ఇంకా కోలుకోకపోవడంతో శ్రీలంక పర్యటనకు దూరమవుతున్నాడు. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్, ఆ తర్వాత టీ20 ప్రపంచకప్, ఒలింపిక్స్ లాంటి మెగా ఈవెంట్లు ఉన్నాయి. కాబట్టి.. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సీఓఈ) బుమ్రా ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడం, గాయాల నుంచి కోలుకునే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరముంది.

## ద్రవిడ్‌లాగే రహానేకు ఎప్పుడూ గుర్తింపు దక్కలేదు: సునీల్ గవాస్కర్



**ఇంటర్నెట్ డెస్క్:** ఇటీవల అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అజింక్య రహానేకు దక్కాల్సిన గుర్తింపు ఎప్పుడూ దక్కలేదని దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. "కెప్టెన్‌గా రహానేకు అద్భుతమైన రికార్డు ఉంది. అతను ఆరు టెస్టులకు సారథ్యం వహించగా.. నాలుగు విజయాలు సాధించాడు. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోనూ అద్భుతమైన విజయాలు నమోదైనప్పటికీ అతనికి దక్కాల్సిన గుర్తింపు లభించలేదు. అలాగే రహానే (ూాయఱఅఅఎఖ త్థుష్ట్రుఅవ) నాయకత్వానికి కూడా పెద్దగా ప్రశంసలు దక్కలేదు. భారత క్రికెట్‌లో ఇది సర్వసాధారణం. జట్టు గెలిచినప్పుడు వ్యక్తిగత ప్రతిభ కనబరిచిన బ్యాటర్లు లేదా బౌలర్లకే ప్రశంసలు దక్కుతాయి. కానీ జట్టు ఓడిపోయినప్పుడు మాత్రం కెప్టెన్, కోచ్‌లే నిందలు మోయాల్సి వస్తుంది. గాయాలతో బుమ్రా సతమతం.. గాబరా పడుతున్న టీమ్‌ఇండియా

2021 ఆస్ట్రేలియా పర్యటనలో మొదటి టెస్టులో టీమ్‌ఇండియా కేవలం 36 పరుగులకే కుప్పకూలి తీవ్ర నిరాశలో కూరుకుపోయింది. తదుపరి మ్యాచ్‌ల్లో కోచ్ రవిశాస్త్రితో కలిసి జట్టును ఆ పరిస్థితి నుంచి మెరుగైన స్థితికి చేర్చింది రహానేనే. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు కెప్టెన్సీ పగ్గాలు చేపట్టి గెలుపుబాట పట్టించాడు. ఆస్ట్రేలియాకు కంచుకోట లాంటి బ్రిస్బేన్ గబ్బా మైదానంలో భారత్‌కు అపూర్వమైన విజయాన్ని అందించడమే కాకుండా సిరీస్‌నూ సాధించిపె ట్టాడు. నిజానికి ఆ సిరీస్‌లో చివరి మ్యాచ్‌కు అగ్రశ్రేణి ఆటగాళ్లు గాయాలు, వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేరు. అయినప్పటికీ భారత్ తన టెస్టు క్రికెట్ చరిత్రలో ఒక గొప్ప విజయాన్ని అందుకుంది. రహానే నిస్వార్థమైన ఆటతీరుకు అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. అతను సగర్వంగా ఆట నుంచి నిష్క్రమించాడు. ఆటలో ఒక్క శత్రువు కూడా లేని క్రికెటర్లు నాకు తెలిసి అరడజను కంటే తక్కువమందే ఉంటారు. వారిలో రహానే ఒకడు" అని గవాస్కర్ పేర్కొన్నాడు.

## స్పోర్ట్స్

### తొమ్మిదో సీడ్‌గా సింధు
### సాత్విక్ జోడీకి ఐదో సీడ్



**ఢిల్లీ:** సొంతగడ్డపై బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్, తెలుగమ్మాయి పీవీ సింధు తొమ్మిదో సీడ్‌గా బరిలోకి దిగనుంది. ఈనెల 17 నుంచి ఢిల్లీ వేదికగా జరుగబోయే ఈ టోర్నీ కోసం మంగళవారం నిర్వహించిన డ్రాలో షట్లర్లకు సీడింగ్స్ కేటాయించారు. భారత డబుల్స్ ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టికి ఐదో సీడ్ దక్కగా మెన్స్ సింగిల్స్‌లో లక్ష్యసేన్‌కు 14వ, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధృవ్-తనీషా 15వ సీడ్ దక్కాయి. పురుషుల సింగిల్స్‌లో వరల్డ్ చాంప్ షి యుకీ (చైనా), విమెన్స్ సింగిల్స్‌లో అన్ సె యాంగ్ (దక్షిణ కొరియా) టాప్ సీడ్స్‌గా పోటీపడనున్నారు.

### పాక్‌కు ఆధిక్యం




ట్రినిడాడ్: వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో పాకిస్థాన్ దీటుగా బదులిస్తోంది. రెండో రోజే మెరుగైన స్థితిలో నిలిచిన ఆ జట్టు.. మంగళవారం అదే జోరును కొనసాగించి ఆధిక్యంలోకి వచ్చింది. ఓవర్ నైట్ స్కోరు 266/2తో ఆట కొనసాగించిన పాక్.. కడపటి వార్తలు అందే సమయానికి 381/7 స్కోరు చేసింది. రెండో రోజే శతకం బాదిన అబ్దుల్ షఫీక్ (158 బ్యాటింగ్) భారీ స్కోరు దిశగా అడుగులు వేస్తుండగా బాబర్ ఆజమ్ (88) మరోసారి సెంచరీ ముంగిట విఫలమయ్యాడు. కాగా, తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ 344 పరుగులకు ఆలౌటైంది.

# రోడ్డు మధ్యలోనే విద్యుత్ స్తంభాలు...

**అధికారుల నిర్లక్ష్యంపై తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గద్దమీది హరినాథ్ గౌడ్ ఆగ్రహం**

**బోనాల పండుగకు ముందే స్తంభాలు తొలగించాలని డిమాండ్**

**మన తొలివెలుగు, చాంద్రాయణగుట్ట, ప్రతినిధి శైలేష్ కుమార్ నార్కెట్ పల్లి** ఛత్రినాక చౌరస్తా నుండి కందికల్ గేట్, ఒకవైపు ఉప్పుగూడ రైల్వే స్టేషన్ తో పాటు, లాల్ దర్వాజా, గౌలిపుర, వంటి ప్రాంతాల్లో ప్రతి రోజు వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్నిటికి వెళ్ళే ప్రధాన రహదారి ఇదే కావడంతో విస్తరణ పనులు నేలల తరబడి కొనసాగినప్పటికై. బల్దియా అధికారులు రోడ్లు ఏదో తూతూ మంత్రంగా చేబట్టి, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బల్దియా మరియు విద్యుత్ సరఫరా అధికారుల తీరుపై తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం కన్వీనర్ గద్దమీది హరినాథ్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బోనాల పండుగ సందర్భంగా హడావుడిగా రోడ్లు వేశారు, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. స్థానికులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజల ప్రాణాలతో చెలగటామ..! ఈ సందర్భంగా హరినాథ్ గౌడ్ మాట్లాడుతూ "రోడ్డు విస్తరణ పనులకు లక్షలు ఖర్చు చేస్తున్నారు. కానీ మధ్యలో ఉన్న స్తంభాలను తీయడం మర్చిపోయారు. బోనాల పండుగకు లక్షలాది మంది భక్తులు పాల్గొంటారు. స్తంభాల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బోనాల పండుగ సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో వెంటనే చర్యలు తీసుకోవాలని. రోడ్డు మధ్యలో స్తంభం ఉంటే ప్రమాదాలు జరిగితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. బల్దియా మరియు విద్యుత్ శాఖ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని,



వెంటనే స్పందించి అన్ని ప్రాంతాల్లో రోడ్డు మధ్య ఉన్న స్తంభాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఉన్న ఇరుకు రోడ్లు కాస్త ప్రతి రోజు ట్రాఫిక్ జామ్ కారణంగా పాదచారులు నడవాలన్న కష్టంగా మారింది. వర్షం కారణంగా ఏదైనా జరగరానిధి ఏమైన జరిగితే ఎవరి బాధ్యతని, కరెంట్ షాక్ వల్ల కొందరు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే



అయిన కూడా ప్రజల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రభుత్వం ప్రజల భద్రతను నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేబడతామని హరినాథ్ గౌడ్ హెచ్చరించారు. బోనాల పండుగకు ముందే స్తంభాల తొలగింపు పనులు పూర్తి చేయాలని, లేకుంటే ఉద్యమకారులతో కలిసి అధికారుల కార్యాలయాల ముందు ధర్నా చేస్తామని తెలిపారు.

## యమ డేంజర్ గా తయారైన మీర్ పేట్ ప్రధాన రహదారి

**బోనాల పండుగకైనా ఈ రహదారికి మోక్షం లభించేనా**



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** జిల్లెలగూడ, మీర్ పేట్, అల్మాస్ గూడ పరిసర ప్రాంతాల స్థానిక ప్రజలు రోడ్డుపై గుంతల వలన అనేక కష్టాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అధికారులపై మండిపడుతున్నారు. నిత్యం అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు రహదారిలో ప్రతిరోజు ప్రయాణిస్తూనే ఉంటారు కానీ, ఈ రోడ్డు దుస్థితిని చూసి కూడా స్పందించడంలేదని స్థానిక ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. జీహెచ్ఎంసీ బడంగ్పేట్ సర్కిల్ పరిధిలోని మీర్ పేట్ ప్రధాన రహదారులో మీర్ పేట్ చౌరస్తా నుంచి జిల్లెల గూడ మీదుగా మంద మల్లమ్మకు వెళ్లే మీర్ పేట్ ప్రధాన రహదారి మధ్యలో ఎస్వీడీ లిక్కర్ మార్ట్ సమీపంలో రెడ్డి టిఫిన్ సెంటర్(పాతది), శ్రీ సాయిరాం బేకరీ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండడం దీనికి తోడు పెద్ద పెద్ద గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడికక్కడ పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఈ రోడ్లపై ప్రయాణించే వారు నానా అవస్థలు పడుతున్నారు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. పలు పత్రికలలో రహదారి సమస్యను ప్రచురిస్తే తాత్కాలికంగా తూతూ మంత్రంగా డాంబర్, కంకర కలిపి వేశారు. ముచ్చటగా 3 రోజులు మాత్రమే ఉంది అనంతరం మళ్లీ మొదటికి వచ్చింది సమస్య. రహదారుల ప్రయాణించే సమయంలో గుంతలు గుర్తించని డ్రైవర్లు చిన్న చిన్న ప్రమాదాలకు గురవుతున్నారు. ఎన్ని ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం ఏమాత్రం చలనం లేదు. రోడ్లకు మోక్షం కలగడం లేదని కథనాలు వస్తున్నాయి. అయితే అధికారులు గుంతల రోడ్లను పూడ్చి, కొత్త రోడ్లను వేస్తామని ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఆచరణలో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. బోనాల పండుగకైనా గుంతల రోడ్లకు మరమ్మత్తులు నిర్వహించి రహదారిపై సాఫీగా వెళ్లే విధంగానైనా అధికారులు చర్యలు తీసుకుంటారని వాహనదారులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక నాయకులు, యువకులు ప్రజలు మాత్రం బోనాల పండగ వరకి సమస్యను పరిష్కరించకపోతే రహదారిపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు ఈ రహదారిపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని పలువురు వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యం ప్రసాదించిన అత్యంత విలువైన హక్కు -

**డాక్టర్స్ కాలనీలో ఇంటింటికీ ఎస్ఐఆర్ ఓటర్ సవరణ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్**



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** ఓటు హక్కు ప్రజాస్వామ్యం ప్రసాదించిన అత్యంత విలువైన హక్కు అని, ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి సంతకం చేసి బీఎల్ కు అంద చేయాలని డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లంకి ధనరాజ్ గౌడ్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో బీ.ఎల్.ఓల తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎస్.ఐ.ఆర్ ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఆయన ఓటు పై ప్రజలకు అవగాహన కలిగించారు. బీ.ఎల్.ఏ లు ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు ఇతర వివరాలను పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఈ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పాల్గొని తమ తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని అన్నారు. బి ఎల్ .ఓ లను సంప్రదించి ఎన్యూమరేషన్ ఫారం లో వివరాలు నింపి వారికి అందజేసినట్లయితే వారు అప్లికేషన్ ను దాని వివరాలను వెబ్ సైట్ లో పెట్టడం జరుగుతుందన్నారు. ఫారం సమర్పించిన వారి పేర్లు ముసాయిదా అనంతరం తుది ఓటరు జాబితాలో ఉంటాయని తప్పకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కు విషయంలో అప్రమత్తంగా ఉండి బీ. ఎల్. ఓ ల ద్వారా దానిని నమోదు చేయించుకోవాలని కోరారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన రవితేజ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** జీహెచ్ఎంసి పరిధిలోని మామిడి పల్లి, రంగనాయకుల కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద భోజనం సప్లై చేసే ఆటో చక్రాల కింద పడి 2 సంవత్సరాల బాలుడు రాగి రవితేజ మృతి చెందాడు. అల్లారు ముద్దుగా పెంచుకున్న బాలుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు, ఒక్కసారిగా తీవ్ర దుఃఖంలో మునిగి పోయారు. బోరున విలపించారు. వారి దుఖాన్ని ఆపడం ఎవరి తరం కాలేదు. కాలనీ ఒక్కసారిగా మూగబోయింది. కాలనీ వాసులు కంటతడి పెట్టారు. విషాద వార్త తెలిసిన వెంటనే స్థానిక మాజీ కార్పోరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ ఆ బాధిత కుటుంబం వద్దకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోస్థైర్యాన్ని నింపారు. వారికి అండగా నిలిచారు. దీనిపైన పహాడీషరీఫ్ ఎస్ హెచ్. ఓ లక్ష్మీనారాయణ రెడ్డి దర్యాప్తు చేయగా బాలుడు మృతికి కారణమైన మధ్యాహ్న భోజన పథకం సప్లై చేసే మన్న ఫౌండేషన్ ప్రతినిధులతో యాతం పవన్ కుమార్ ఆధ్వర్యంలో చర్చలు జరిపి బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల నష్టపరిహారం ఇచ్చేటట్టుగా ఒప్పించారు. పరిహారంకు సంబంధించిన చెక్కును వారికి అంద.జేయించారు. దీనిపట్ల స్థానికులు, బాధితులు బాధిత కుటుంబ సభ్యులు, యాతం పవన్ కుమార్ యాదవ్ కి, పోలీసులకి కృతజ్ఞతలు తెలిపారు.

## శాలిబండ పోలీస్ స్టేషన్ పరిధిలో గృహిణి అదృశ్యం

**అస్రా బేగం ఆచూకీ కోసం పోలీసులు గాలింపు**



**మన తొలివెలుగు, చాంద్రాయణగుట్ట, ప్రతినిధి శైలేష్ కుమార్.** శాలిబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిస్రిగంజ్ ప్రాంతానికి చెందిన అస్రా బేగం (34) వృత్తి నిత్య గృహిణి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అస్రా బేగం కొంతకాలంగా మానసిక , అనారోగ్యసమస్యలతో బాధపడుతున్నట్లు, జూలై 29న బుధవారం రాత్రి 7 గంటల సమయంలో మిస్రిగంజ్ లోని వారి ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయిందని. భర్త మొహమ్మద్ ఇమ్రాన్ ఇంటికి వచ్చేసరికి పిల్లలు తండ్రి కి తన తల్లి కనిపించడం లేదని చెప్పడంతో, భార్య ఆచూకీ కోసం బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో మహమ్మద్ ఇమ్రాన్ తన అత్త కలపతర్ కు చెందిన తహేరా బేగం భర్త జహంగీర్ తో జరిగిన విషయం చెప్పడంతో ఈ నెల శనివారం 1వ తేదీన శాలిబండ పోలీస్ స్టేషన్ లో తన కుమార్తె అస్రా బేగం కనిపించకుండ పోయిందని ధరించిన దుస్తులు నల్ల బుర్ఖా, ఎత్తు 4 ఫీట్ల 6 అంగుళాలు ఉంటుందని, మాట్లాడే భాష హిందీ, ఉర్దూ వస్తాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్ఐ షేక్ అస్లాం యు/హెచ్ ఉమెన్ మిస్సింగ్ కేసు కింద నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అస్రా బేగం ఆచూకీ తెలిసినవారు వెంటనే శాలిబాండ పోలీస్ స్టేషన్ కు 8712661294, లేదా ఎస్ఐ 8712571822, పై నెంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా చండీయాగం



**మన తొలివెలుగు చాంద్రాయణగుట్ట ప్రతినిధి ఎన్. శైలేష్ కుమార్ (04 ఆగస్ట్ 2026) :** ఆషాడమాస బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ మహంకాళి నల్ల పోచమ్మ దేవాలయం మురాద్ మహల్ గౌలిపురలో మంగళవారం షోడసోప చార పూజ, చండీయాగం, అన్న ప్రసాద వితరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. చైర్మన్ చిట్టెం శ్యామ్ రావు మాట్లాడుతూ 56వ బోనాల మ హోత్సవం నిర్విఘ్నంగా సాగుతూ ఉండడం చాలా సంతోషంగా ఉందని మాతో పాటు సహకరిస్తున్న కమిటీ సభ్యులకు, కుటుంబ సభ్యులకు, బస్తీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డొంకిని ప్రమోద్ కుమార్, ఆవుల మణికంఠ, శ్యాం కుమార్, అడ్వైజర్ సత్యప్ప, మహిళలు, బస్తీ వాసులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## మోత్కూరు మండల ఫోటోగ్రాఫర్ల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతి నిధి పబ్బు ప్రవీణ్ (04 ఆగస్ట్ 2026) :** మోత్కూరు మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలంలోని ఫోటోగ్రాఫర్లంతా ఒకే తాటిపైకి వచ్చి, అందరి సంమతితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు యూనియన్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. యూనియన్ అధ్యక్షులుగా కోమటి జనార్ధన్, ఉపాధ్యక్షులుగా ఎండి అస్లం, ప్రధాన కార్యదర్శిగా అమరవతి వెంకన్న, కోశాధికారిగా సాజిద్, ఫోటోగ్రఫీ భరోసా మెంబర్‌గా ఉప్పల రాజశేఖర్‌లను ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుండు శ్రీను, చీమల వీరస్వామి చేపూరి అనిల్, జిక్కి, పెండం మహేష్, పుల్కారపు వేణు, ఎడ్ల ప్రవీణ్, ఎడ్ల శ్రీకాంత్, పందుల ప్రవీణ్, గుండు మహేష్, తండ్రాల మహేష్, గనగాని రాజేష్, గండు భాస్కర్, పెద్ది సాయి వికాస్, పురుగుల గణేష్, జట్టంగి ప్రవీణ్, బూడిద మహేష్, వెంకటేష్, కూరెళ్ళ రమేష్, కూరెళ్ళ రాజశేఖర్, కూరెళ్ళ విష్ణు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులను తోటి ఫోటోగ్రాఫర్లు శాలువాలతో సత్కరించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఆటో డ్రైవర్ అదృశ్యం



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** ఓ ఆటో డ్రైవర్ అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీనగర్ లో తన భార్య పిల్లలతో కలిసి నివాసం ఉంటున్న సయ్యద్ షానవాజ్ క్వాద్రి( 37) ఆటో-డ్రైవర్. గత నెల 13న మధ్యాహ్నం సుమారు 2 గంటలకు, సయ్యద్ షానవాజ్ క్వాద్రి తన ఆటో-రిక్షా నడపడానికి వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుండి బయలుదేరాడు. అయితే, మరుసటి ఉదయం వరకు కూడా అతను ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అతని మొబైల్ నంబర్లు 7993856790 మరియు 7659001265లో పదేపదే సంప్రదించడానికి ప్రయత్నించారు, కానీ అతను ఏ కాల్‌కూ సమాధానం ఇవ్వలేదు. ఇంతకుముందు కూడా, తన కుమారుడు సయ్యద్ షానవాజ్ క్వాద్రి కుటుంబానికి చెప్పకుండా ఇంటి నుండి బయలుదేరి, సుమారు వారం రోజుల తర్వాత తిరిగి వచ్చాడని ఫిర్యాది దారుడు పేర్కొన్నాడు. ఈసారి కూడా అతను అదే విధంగా తిరిగి వస్తాడని నమ్మి, కుటుంబం అతని కోసం వేచి ఉంది. అయితే, ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదు, అతని ఆచూకీ కూడా తెలియరాలేదు. దీంతో అతని తండ్రి తన కుమారుడి కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికాడు. ఆచూకీ లభ్యం కాలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యం





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామ కాలనీకి చెందిన మహ్మద్ వజీద్ (36) ఐదేళ్ల క్రితం వసీమ్ బేగం (26)ను వివాహం చేసుకోగా, వారికి సాద్ (1), అలీనా (3) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. మెకానిక్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నెల 31న రాత్రి 7.30 గంటల సమయంలో వజీద్ తన తల్లిదండ్రులను కలిసేందుకు ఒక్కడే కొల్లూరుకు వెళ్లారు. తిరిగి ఆగస్టు 1న ఉదయం 11.30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చి చూడగా భార్య, పిల్లలు ఇంట్లో కనిపించలేదు. చుట్టుపక్కల వారిని విచారించగా ఆమె పిల్లలతో కలిసి కారులో బయటకు వెళ్లినట్లు తెలిపారు. దీంతో బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో వజిద్ తన భార్య పిల్లలు అదృశ్యమయ్యారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఏటీసీలతో ఉపాధి అవకాశాలు మెరుగు

**యువతకు ఆధునిక శిక్షణ అందిస్తాం**

**విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ట్రైనింగ్ ఇప్పిస్తాం**

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

**రుద్రంగిలో రూ.45 కోట్లతో ఏటీసీ కేంద్రానికి భూమి పూజ**

**రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన**

**హాజరైన డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణా శాఖ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె**



**రాజన్న సిరిసిల్ల :** అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణ శాఖ ఐఏఎస్ ఏ నిర్మల క్రాంతి వెస్లీ,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ప్రజాప్రతినిధులు , అధికారులు ఘన స్వాగతం పలికారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వినిపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పెన్షన్లకు సంబంధించిన కీలక ప్రకటన చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో రూ. 4000 వేల కోట్లతో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఐటీఐలను రాష్ట్ర ప్రభుత్వం. ఆధునీకరిస్తోందన్నారు రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు.జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకొని విదేశీ భాషల శిక్షణ అందిస్తున్నామని, రుద్రంగికి జర్మన్ భాషా శిక్షకుడిని పంపించి 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగ పడే విధంగా ఏటీసీల్లో నూతన కోర్సులు ప్రవేశ పెడతామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఎస్పీలుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..రుద్రంగిలో 1986లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటై విద్యాభివృద్ధికి దోహదపడిందన్నారు మూడపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో 2500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వివరించారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు అభివృద్ధి చేయిస్తున్నామని, విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించామని వివరించారు. త్వరలో హ్యామ్ ద్వారా వివిధ రోడ్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం రూ.45 కోట్ల భూసేకరణ చేపట్టామని తెలిపారు. ఆయా పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆలయ విస్తీర్ణం పెరుగుతుందని, ఎన్నో ఏళు ్లగా పెండింగ్‌లో ఉన్న వేములవాడ రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, మూలవాగుపై రెండో వంతెన నిర్మాణం తుది దశకు చేరుకుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం పక్కగా అమలు చేస్తోందన్నారు. రుద్రంగి ఏటీసీలో 288 మంది విద్యార్థులు ఏడు కోర్సుల్లో శిక్షణ పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మర్రిపల్లిలో రైతు విజ్ఞాన కేంద్రం, ఆధునిక గోశాల కోసం చెరో 40 ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు.

# మల్లన్నకు అంత ఈజీ కాదా



**వరంగల్ :** చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఇప్పుడు తన పొలిటికల్ కెరీర్‌లో మరో అత్యంత కీలకమైన సవాలుకు సిద్ధమవుతున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన ఆయన, ప్రస్తుతం ఆ పార్టీతో తెగదెంపలు చేసుకుని సొంత రాజకీయం మొదలుపెట్టారు. 2027 మార్చితో ముగియనున్న తన పదవీకాలం ముగిసేలోపు, మళ్లీ అదే స్థానం నుంచి సొంత వేదిక ద్వారా గెలవాలనే లక్ష్యంతో సుదీర్ఘ పాదయాత్రకు రూపకల్పన చేస్తున్నారు.గతానికి ? ఇప్పటికీ మల్లన్న పొలిటికల్ ఇమేజ్‌లో చాలా స్పష్టమైన మార్పు వచ్చింది. ఒకప్పుడు తీన్మార్ మల్లన్న అంటే డిజిటల్ మీడియా ద్వారా ప్రభుత్వాలను, అక్రమాలను ప్రశ్నించే హార్డ్‌కోర్ వాయిస్‌గా యూత్‌లో, ముఖ్యంగా నిరుద్యోగులు, పట్టభద్రుల్లో విశేషమైన ఆదరణ ఉండేది. ఆ ప్లాట్‌ఫామ్ తెచ్చిపెట్టిన క్రేజ్‌తోనే ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడే లక్షలాది ఓట్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆ తదనంతరం కాంగ్రెస్‌లో చేరి బిఆర్ఎస్, బిజెపిలను తట్టుకుని ఎమ్మెల్సీ పీఠాన్ని అధిరోహించగలిగారు.కానీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఆయన ఎంచుకున్న రాజకీయ దారి ఆయన పునాదులనే కదిలించిందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. బీసీ ఐక్యత పేరుతో కొన్ని వర్గాలను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తూనే.. ఇతర కులాలను, సమాజంలోని కొన్ని విభాగాలను తీవ్రంగా విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలు ఆయనకున్న న్యూట్రల్ , ఎడ్యుకేటెడ్ ఓటర్ బేస్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. విద్యావంతులు, గ్రాడ్యుయేట్లు ఓటేసే ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కులగణనలు, వ్యక్తిగత దూషణల కంటే ఉద్యోగ ఉపాధి అవకాశాలు, శాసనమండలిలో వారి గళాన్ని వినిపించే వైఖరికే ప్రాధాన్యం ఇస్తారు. ఈ క్రమంలో మల్లన్న తన పాత ఇమేజ్‌ను పోగొట్టుకుని, దారి తప్పిన రాజకీయ నాయకుడిగా మిగిలిపోయారనే అభిప్రాయం సోషల్ మీడియా వేదికల్లో బాహాటంగానే కనిపిస్తోంది.రాబోయే ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలం, ఓటు బ్యాంకు అండగా ఉండవు. అటు బిఆర్ఎస్, ఇటు బిజెపిలు ఈ విస్తృత నియోజకవర్గంపై పట్టు సాధించేందుకు క్షేత్రస్థాయి నుంచి పక్కా వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కాంగ్రెస్ వైపు నుంచి అధికారిక అభ్యర్థి బరిలో ఉంటారు. ఇలాంటి త్రిముఖ లేదా చతుర్ముఖ పోరులో, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ లేకుండా, కేవలం సొంత ఇమేజ్‌తో బరిలోకి దిగడం మల్లన్నకు పెద్ద సాహసమే. అందుకే పాదయాత్ర ద్వారా మళ్లీ జనం లోకి వెళ్లి కోల్పోయిన


నమ్మకాన్ని పునరుద్ధరించుకోవాలని ఆయన భావిస్తున్నారు. పాదయాత్రలు చేయడం తేలికే అయినా.. పట్టభద్రుల మైండ్ సెట్‌ను మార్చడం మల్లన్నకు అంత సులభం కాకపోవచ్చు. ఒకవేళ పాదయాత్ర చేసినా కూడా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఓట్లు సాధించలేకపోతే, గత కొన్నేళ్లుగా ఆయన చుట్టూ ఉన్న పొలిటికల్ హడావుడి, బిల్డప్ అంతా ఒక ప్రసహనంలా మారే ప్రమాదం ఉంది. తన పాత ఇమేజ్‌ను తిరిగి తెచ్చుకుని, విద్యావంతులను మెప్పించే సరైన అజెండాతో వస్తే తప్ప.. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పోరు మల్లన్నకు ఆశాజనకంగా ఉండే అవకాశం కనిపించడం లేదు.

# యువత భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాకారం అవుతోంది



**జయశంకర్ భూపాలపల్లి :** యువత భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ ఏ2047 సాకారం అవుతుందని జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి అన్నారు. ?జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం యువత సాధికారత, నాయకత్వ లక్షణాల పెంపొందించడం మరియు సమాజ సేవే ధ్యేయంగా మై భారత్ భూపాలపల్లి కేంద్రం 2026-27 వార్షిక కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంపై మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో డిఆర్వో వసంత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ?కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రూపకల్పన చేసిన ఈ ప్రణాళిక ద్వారా జిల్లా వ్యాప్తంగా యువజన సంఘాలను బలోపేతం చేయడంతో పాటు, వివిధ కార్యక్రమాల ద్వారా యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించనున్నట్లు పేర్కొన్నారు. వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన, పౌరుల బాధ్యతలను పెంపొందించేందుకు పాన్-ఇండియా పాదయాత్రలు, ?యూత్ క్లబ్ డెవలప్‌మెంట్ క్యాంపెయిన్స్, గ్రామ, బ్లాక్ స్థాయిల్లో యూత్ క్లబ్‌ల డిజిటల్ రిజిస్ట్రేషన్, నూతన నాయకత్వ శిక్షణ.?నషా ముక్త్ భారత్, నషే సే ఆజాదీ నినాదంతో గ్రామాలు, వార్డులలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, సాంస్కృతిక మార్పిడి మరియు నాయకత్వ పెంపు కోసం 7 రోజుల జాతీయ స్థాయి క్యాంపులు, పర్యావరణం, ఆరోగ్యం, దేశాభివృద్ధి అంశాలపై ఏటా 25 ముఖ్యమైన దినోత్సవాల నిర్వహణ, డిసెంబర్ 25 సుపరిపాలనా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కేంద్ర పథకాలపై ప్రత్యేక వర్క్‌షాప్‌లు,?క్రీడా పోటీలు, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. క్లస్టర్, జిల్లా స్థాయి క్రీడల నిర్వహణతో పాటు క్రియాశీలక యూత్ క్లబ్‌లకు స్పోర్ట్స్ కిట్ల ఉచిత పంపిణీ,?ఇంటర్-స్టేట్, ఇతర రాష్ట్రాల సంస్కృతి, భాష, జీవన విధానాలపై అవగాహనకు 5 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువతలో లీడర్‌షిప్ స్కిల్స్ పెంచేలా క్యాంప్‌లు మరియు రక్తదానం, పారిశుధ్యం, మొక్కల పెంపకం వంటి రెండు వారాల సేవా కార్యక్రమాలు, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి మరియు స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహణ, ?ప్రజా పాలన, జాతీయ అంశాలపై యువత ఆలోచనలను పంచుకోవడానికి మరియు నాయకులతో చర్చించడానికి ప్రత్యేక వేదికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని యువత మరియు యూత్ క్లబ్‌ల ప్రతినిధులు మై భారత్ (ఓజ ఃప్ర్రజీతీజీబి) పోర్టల్‌లో నమోదు చేసుకుని, ఈ 2026-27 వార్షిక కార్యక్రమాలలో భాగస్వాములై వికసిత్ భారత్ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా యువజన అధికారి భూక్య సంజీవ్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి చిర్రా రఘు, డీఈఓ రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా మధుసూదన్, జిల్లా ఉపాధికల్పన అధికారి ఎం. మల్లయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ బి. నాగరాజు అదనపు డీఆర్డీవో బి. సురేందర్, జిల్లా ఎస్సి అభివృద్ధి సంక్షేమ అధికారి కె. సుకీర్తి, ఎన్‌సీసీ అధికారి జి. రాజయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బి. రాజు, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో సంఘం భీమలింగం కత్వ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మూసి వరద.



**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ ( 04 ఆగస్టు2026)**ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మూసి నది ఉగ్రరూపం దాల్చింది. నిరంతరం వస్తున్న వరద నీటితో సంఘం భీమలింగం కత్వ వద్ద మూసి నది అత్యంత ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ప్రభావం తీవ్రమవడంతో బొల్లెపల్లి - సంఘం గ్రామాల మధ్య ఉన్న లో లెవెల్ బ్రిడ్జిపైకి వరద నీరు భారీగా చేరింది. బ్రిడ్జిపై నుంచి ప్రవాహం ఉప్పొంగి పారుతుండటంతో, అటువైపు వెళ్లే వాహనాల రాకపోకలను అధికారులు పూర్తిగా నిలిపివేశారు. అప్రమత్తమైన పోలీసులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యగా బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేసి గట్టి భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా వాహనదారులు, ప్రయాణికులు ఈ మార్గంలో ప్రయాణించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని పోలీసులు, రెవెన్యూ అధికారులు విజ్ఞప్తి చేశారు. అధికారుల హెచ్చరికలు -- ప్రజలకు ముందస్తు సూచనలు: సాహసాలు వద్దు: ప్రవాహం ఉధృతంగా ఉన్నందున బ్రిడ్జిలు, కత్వలు దాటేందుకు ఎలాంటి సాహసాలు చేయకూడదు. చిన్నారులపై నిఘా: మూసి నది తీర ప్రాంతాల ప్రజలు, నది ప్రవాహాల వద్దకు చిన్నారులను, పశువులను వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చెరువులు, వాగుల వద్ద రక్షణ: వరద ప్రవాహాన్ని చూసేందుకు లేదా చేపల వేటకు వెళ్లడం ప్రాణాంతకమని గ్రహించాలి. ప్రత్యామ్నాయ మార్గాలు: సమీప గ్రామాల ప్రజలు అత్యవసర ప్రయాణాలకు అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలనే ఎంచుకోవాలి. సహకారం: అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులు, పోలీసులకు సమాచారం అందించి వారికి పూర్తి సహకారం అందించాలి.తీరప్రాంత ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు పూర్తిస్థాయిలో తగ్గుముఖం పట్టే వరకు జాగ్రత్తలు పాటించాలని జిల్లా యంత్రాంగం హెచ్చరించింది.

## చండీయాగం



మన తొలి వెలుగు/ గౌలిపుర ఆషాడమాస బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ మహంకాళి నల్ల పోచమ్మ దేవాలయం మురాద్ మహల్ గౌలిపుర లో ఈరోజు షోడసోప చార పూజ, చండీయాగం, అన్న ప్రసాద వితరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. చైర్మన్ చిట్టెం శ్యామ్ రావు మాట్లాడుతూ 56వ బోనాల మ హోత్సవం నిర్విఘ్నంగా సాగుతూ ఉండడం చాలా సంతోషంగా ఉందని మాతో పాటు సహకరిస్తున్న కమిటీ సభ్యులకు, కుటుంబ సభ్యులకు, బస్తీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డొంకిని ప్రమోద్ కుమార్, ఆవుల మణికంఠ, శ్యాం కుమార్, అడ్వైజర్ సత్యప్ప, మహిళలు, బస్తీ వాసులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## అంతర పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం

**సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్.**

**సి.బెళగల్ :** సి.బెళగల్: రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా అంతర పంటల సాగు చేపట్టడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ తెలిపారు. "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా ముడుమాల, ఈర్లదిన్నె, కొత్తకోట గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి, వేరుశనగ, కూరగాయలు, జీలుగ పంటలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రైతు మోనోక్రాపింగ్ (ఒకే పంట సాగు) విధానాన్ని విడిచిపెట్టి ప్రధాన పంటతో పాటు రెండు లేదా అంతకంటే ఎక్కువ అంతర పంటలను సాగు చేయాలని సూచించారు. ముఖ్యంగా పత్తి పంటలో పెసలు, మినుములు, కొర్రలు, సజ్జలు, జొన్నలు వంటి పప్పుధాన్యాలు, చిరుధాన్యాలను సాగు చేస్తే ప్రధాన పంటతో పాటు అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు.అంతర పంటల వల్ల రైతులకు ఆర్థిక లాభమే కాకుండా, పశువులకు నాణ్యమైన మేత కూడా లభిస్తుందని చెప్పారు. అలాగే నవధాన్యాల విత్తనాలను పొలంలో చల్లడం వల్ల వర్షాలు కురిసిన తర్వాత అవి మొలకెత్తి భూమిని కప్పి ఉంచడంతో కలుపు మొక్కల పెరుగుదల తగ్గడంతో పాటు భూమిలో తేమ నిల్వ ఉండి ప్రధాన పంటకు కూడా ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.ప్రతి రైతు తమ పొలం గట్ల (ఫార్మ్ బండ్స్) వద్ద కనీసం ఎకరానికి ఒక మొక్క చొప్పున కానుగ, వేప, మామిడి, టెంకాయ వంటి చెట్లను నాటాలని ఆయన సూచించారు. ఇవి భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు అదనపు ఆదాయ వనరులుగా కూడా ఉపయోగపడతాయని తెలిపారు.ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ముడుమాల గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వద్ద 10 కిలోల నవధాన్యాల కిట్ రూ.800కు అందుబాటులో ఉందని, ఆసక్తి ఉన్న రైతులు వాటిని తీసుకుని తమ పొలాల్లో వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు హిమబిందు, నాగశిరీష, రైతు సేవా కేంద్రం సిబ్బంది ఆఫ్రిన్, విజయలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రవిసాగర్, శేఖర్, వీరన్నతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటిన 'వెరిటాస్ సైనిక్ స్కూల్' విద్యార్థులు..?

**తిరుపతి:** స్థానిక ప్రెస్ క్లబ్‌లో 'వెరిటాస్ సైనిక్ స్కూల్' విద్యార్థులు సాధించిన ఘనతను తెలియజేసేందుకు తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పాఠశాల చైర్మన్ బి శేషారెడ్డి మాట్లాడారు. వివిధ క్రీడా పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని, పాఠశాలకు ట్రోఫీలు మరియు పతకాలు సాధించిన విజేత విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.?పాఠశాల ఉపాధ్యాయులు, నిర్వాహకుల పర్యవేక్షణలో కఠిన శిక్షణ పొందిన విద్యార్థులు ఈ అద్భుత విజయాలను సొంతం చేసుకున్నట్లు పాఠశాల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**బేతంచెర్ల :** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,పేర్కొన్నారు.బేతంచెర్ల పట్టణంలో మంగళవారం ఇంటింటికి తేదేపా కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలసి హనుమాన్ నగర్,సంజీవ నగర్, కాలనీలలోఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.అలాగే మండల పరిధిలోని పపాసాని కోటల,తవిసి కొండ,హుస్సేన పురం, గ్రామలలోఎమ్మెల్యే ఇంటింటికి తెదేపా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి,మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య,బుగ్గన ప్రభాకర్ రెడ్డి,వార్డ్ కౌన్సిలర్ అంజి,టైలర్ రాముడు,మాజీ ఎంపీపి సోమశేఖర్ రెడ్డి, బండికటి వెంకటేశ్వర రెడ్డి,ఉన్నాం సుధాకర్, బీమేశ్వర


## సినిమా ఫలితాలను ముందుగా అంచనా వేయలేం.. 'కంగువ' డిజాస్టర్‌పై స్పందించిన సూర్య



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తన కెరీర్‌లో ఎదురైన బిగ్గెస్ట్ సెట్‌బ్యాక్స్ మరియు విజయాల గురించి తాజాగా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. గతంలో భారీ అంచనాల మధ్య విడుదలైన 'కంగువ' సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంపై ఆయన స్పందించారు. సినిమా రంగంలో ఫలితాలను ఎప్పుడూ ముందుగా అంచనా వేయలేమని తెలిపిన సూర్య. ఇండస్ట్రీలో 30 ఏళ్ల అనుభవం ఉన్నప్పటికీ, ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉన్నానని పేర్కొన్నారు. సినిమా ఫలితాల గురించి వివరిస్తూ.. ఒక చిత్రం కోసం దాదాపు 200 రోజులకు పైగా, అర్ధ సంవత్సరం పాటు ఎంతో కష్టపడి విశ్వాసంతో పని చేసినప్పటికీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద పూర్తిగా నిరాశపరిచిందని తెలిపారు. అదే సమయంలో కేవలం 45 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న మరో సినిమా ఆ సంవత్సరపు బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిందని అన్నారు. 'కంగువ' చిత్రం భారీ బజ్ మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద నిరాశపరచగా, ఆ తర్వాత ఆర్జే బాలాజీ దర్శకత్వంలో వచ్చిన 'కరుప్పు' సినిమా సూర్య కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇదే ఇంటర్వ్యూలో లోకేష్ కనగరాజ్ సినిమా యూనివర్స్‌లోని మోస్ట్ అవేటెడ్ రోలెక్స్ పాత్ర గురించి కూడా సూర్య క్లారిటీ ఇచ్చారు. రోలెక్స్ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమవుతుందనే దానిపై తనకు కూడా స్పష్టత లేదని, లోకేష్ ప్రస్తుతం అల్లు అర్జున్ సినిమాతో పాటు 'విక్రమ్ 2' పనులతో బిజీగా ఉన్నారని తెలిపారు. అయితే లోకేష్ మాత్రం ఇంటర్వ్యూలలో రోలెక్స్ స్క్రిప్ట్ రాస్తున్నానని చెబుతున్నారని, సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్ ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు 'ఆవేశం' దర్శకుడు జీతు మాధవన్ దర్శకత్వంలో తన హోమ్ ప్రొడక్షన్‌లో తెరకెక్కిన సినిమా షూటింగ్ నిన్ననే పూర్తయిందని, ఈ సినిమా ఈ ఏడాది చివరి నాటికి ప్రేక్షకుల ముందుకు రానుందని సూర్య అధికారికంగా ప్రకటించారు.

## 'మిర్జాపూర్' మూవీ నుంచి క్రేజీ ర్యాప్ సాంగ్.. 'దో నంబరీ' పాట విన్నారా!

ఓటీటీలో భారీ క్రేజ్ సంపాదించుకున్న పాపులర్ ఫ్రాంచైజ్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై సంచలనం సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే 'మిర్జాపూర్ ది మూవీ' నుంచి మేకర్స్ ఒక క్రేజీ మాస్ ర్యాప్ సాంగ్‌ను విడుదల చేశారు. 'దో నంబరీ' పేరుతో వచ్చిన ఈ హై-వోల్టేజ్ సాంగ్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చింది. ఈ పాటను ప్రముఖ ర్యాపర్ దండా నియోలీవాలా ఆలపించడమే కాకుండా స్వయంగా సాహిత్యాన్ని అందించి, స్వరపరిచారు. 'బందే నంబర్ 1 కే.. ధంధే దో నంబరీ' అంటూ సాగే లిరిక్స్, ఊరమాస్ బీట్స్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 4, 2026 న థియేటర్లలో భారీ ఎత్తున విడుదల కానుంది. మరోవైపు అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మిర్జాపూర్ ది మూవీ' ఆఫీషియల్ ట్రైలర్ ఈ నెల ఆగస్టు 11న విడుదల కానుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్, అమెజాన్ ఎంజిఎమ్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాను అభినయ్ పండిట్ సినిమాటోగ్రఫీతో, మెహ్రాన్ ఎడిటింగ్‌తో విజువల్ వండర్‌గా తెరకెక్కిస్తున్నారు.



## గచ్చిబౌలిలో చార్మినార్ సెటప్.. ప్రభాస్ ఫౌజీ షూటింగ్‌కు సాలిడ్ ప్లాన్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివేశాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలి--లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇటీవల సినిమా విడుదల వాయిదా పడుతుందంటూ సోషల్ మీడియాలో పలు వార్తలు ప్రచారంలోకి వచ్చినప్పటికీ, వాటికి నిర్మాతలు ఇప్పటికే చెక్ పెట్టారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చారిత్రక నేపథ్యం, విజువల్ గ్రాండియర్, ప్రభాస్ స్టార్‌డమ్ కలయికతో 'ఫౌజీ' భారతీయ సినీ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది.



## ఎప్పటికైనా ఆ తెలుగు స్టార్ హీరో సినిమాలో నటించాలన్నది నా కోరిక.. మనసులో మాట బయటపెట్టిన లయ

సీనియర్ హీరోయిన్ లయ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సావిత్రి, సౌందర్య తర్వాత తెలుగులో హోమ్లీ హీరోయిన్ గా లయ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా తెలుగులో ఫ్యామిలీ ఓరియంటెడ్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది లయ. తనదైన అందం, సహజ నటనతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకుందీ అందాల తార. అయితే పెళ్లి తర్వాత క్రమంగా సినిమాలకు దూరమైంది లయ. భర్తతో కలిసి విదేశాల్లో సెటిలైపోయింది. అయితే ఇప్పుడు పిల్లలు పెరిగి పెద్ద వారవ్వడంతో మళ్లీ సినిమా ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇచ్చిందీ ముద్దుగుమ్మ. గతేడాది నితిన్ హీరోగా నటించిన తమ్ముడు సినిమాతో సెకెండ్ ఇన్నింగ్స్ షురూ చేసింది లయ. ఇక ఈ ఏడాది శివాజీతో కలిసి సాంప్రదాయనీ సుప్పిని శుద్ధపూసని అనే సినిమాలో లీడ్ రోల్ చేసింది. రీసెంట్ గా జగపతిబాబుతో కలిసి వదలా, అలాగే శ్రీకాంత్ తో కలిసి మిస్టర్ మిడిల్ క్లాస్ అనే సినిమాల్లో లీడ్ హీరోయిన్ గా చేసింది. అయితే సెకెండ్ ఇన్నింగ్స్ లో లయకు కలిసి రావడం లేదు. ఇప్పటివరకు ఆమె చేసిన నాలుగు సినిమాలన్నీ కమర్షియల్ గా విజయం సాధించలేకపోయాయి. దీంతో రీఎంట్రీలో సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తోందీ అందాల తార.

ఇదిలా ఉంటే తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరితోనూ కలిసి నటించింది లయ. బాలకృష్ణ వంటి సీనియర్ హీరోలతోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. అయితే ఆమెకు మాత్రం మెగాస్టార్ చిరంజీవి సినిమాలో చేయాలన్న కల కలగానే మిగిలిపోయిందట. ఇదే విషయంపై ఇక ఇంటర్వ్యూలో మాట్లాడిన లయ.. 'ఒక్కొక్కరు ఒక్కో స్టేజ్ నుంచి వస్తారు. హీరోయిన్‌గా రాణిస్తారు. స్టార్‌గా ఎదుగుతారు. సక్సెస్‌ని బట్టి వారి రేంజ్ పెరుగుతూ ఉంటుంది. నేను కూడా ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చాను. ఒక స్టేజ్‌కి వచ్చాక మరో స్టేజ్‌కి వెళ్లాలనుకుంటాం. నా సినిమా కెరీర్ లో చాలా మంది హీరోలతో నటించాను. కానీ మెగాస్టార్ చిరంజీవితో కలిసి వర్క్ చేసే అవకాశం రాలేదు. ఆయనతో సినిమా చేయాలన్న కోరిక ఎప్పటి నుంచో ఉంది. కానీ ఇప్పటివరకు ఆ కోరిక తీరలేదు. చిరంజీవితో సినిమా చేయలేకపోయాననే వెలితి అలానే ఉండిపోయింది. ఆ అసంతృప్తి ఇప్పటికీ ఫీలవుతుంటాను. కనీసం సెకెండ్ ఇన్నింగ్స్ లోనైనా ఆయనతో సినిమా చేసే అవకాశం వస్తే బాగుండు' అని చెప్పుకొచ్చారు లయ. ప్రస్తుతం ఈ సీనియర్ నటి కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. మరి మెగాస్టార్ తో నటించే ఛాన్స్ లయకు ఎప్పుడు వస్తుందో చూడాలి.

PRINTED AND PUBLISHED BY KANUGULA SRINIVAS ON BEHALF OF VIPLAV MEDIA PUBLICATIONS. AT M/S SMIL YS ONLINE H.NO : 6-7-48 VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY DIST, TELANGANA - 500 O70 AND PUBLISHED AT VIPLAV MEDIA PUBLICATIONS. H.NO : 18-7-496 KANDIKAL GATE, UPPUGUDA, HYDERABAD, TELANGANA - 500 053. CEO & CHIEF EDITOR VANGA NAGARAJ REDDY (RAJU), EDITOR VANGA VIPLAV TEJA. PRGI : TGBIL/26/A2289. PHONE NO: +9184990 94183, +9193945 17067